Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 168 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 27-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను

ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు

J.BHASKER
Managing Director
PH ; 9398191920

P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767

SHADNAGAR

## ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం:



- ఉమ్మడి ప్రకటనపై సంతకానికి రాజ్‌నాథ్ నిరాకరణ
- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- ఉగ్రవాదంపై విభేదాలతో ఉమ్మడి ప్రకటనపై భారత్ సంతకానికి నిరాకరణ
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ

2లో

## సింధు జలాల కోసం పాక్ విన్నపాలు... భారత్ వైఖరిలో మార్పు ఉండబోదన్న సీఆర్ పాటిల్



- భారత్ వైఖరిలో మార్పు ఉండబోదన్న సీఆర్ పాటిల్
- పహల్గామ్ లో ఉగ్రదాడి సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్
- నీటికి కటకటలాడుతున్న పాక్


2లో

## ఏడాదికి ఎపిఎండిసిపై రూ.235 కోట్ల అదనపు భారం పడుతోంది :



అమరావతి: ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపిఎమ్ డిసి ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారని, రూ.5, 556 కోట్లకు బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని విమర్శించారు. గతంలోనే హై కోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని, అయినప్పటికీ ఎపిఎండిసి ద్వారా మళ్లీ అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్ బిఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు నేరుగా.. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు.


# ఒకచేత్తో యుద్ధం..
# మరో చేత్తో సీజ్‌ఫైర్..



ఏంటంటీ బాబూ.. ఆ పెద్ద మనిషికి చిన్నమెదడు చిట్లిపోయిందా..? చిల్లర చిల్లరగా బిహేవ్ చేస్తున్నాడు.. అని చిరాకుపడ్డ ప్రపంచం మొత్తానికి అలవాటైపోయింది. అగ్రరాజ్యానికి అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికయ్యాక డొనాల్డ్ ట్రంప్ మేనరిజంతో సొంత దేశానికే విసుగెత్తిపోతోంది. పూటకోసారి మాట మారుస్తున్న ట్రంప్ వ్యవహార శైలి.. రోజురోజుకూ ఆయన్ను కామెడీకింగ్‌గా మార్చేస్తోందా? మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అని ఆయనిచ్చిన నినాదానికి అంతరార్థం ఇదేనా? నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు రేంజ్‌లో ఉన్నాయి మరి ట్రంప్ గారి పెర్‌ఫామెన్సులు..! ఆ మధ్య వన్ టూ వన్ భేటీలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై చిర్రుబుర్రులాడారు. అంతకుముందు దిగుమతులపై ఆంక్షలు పెంచినట్టే పెంచి ఆనక తగ్గించి డ్రాగన్ కంట్రీతో చిల్లర గేమ్ ఆడారు. మొన్నమధ్యేగా ఆపరేషన్ సిందూర్‌కి చెయ్యి అడ్డం పెట్టింది నేనేగా అని దండోరా వేసుకున్నారు. ఇప్పుడు పుతిన్‌ను తప్పుదారి పట్టించేలా మాట్లాడి తన రూటే వేరన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సీజ్‌ఫైర్ చేసింది తానేనని నిన్న.. యుద్ధం మళ్లీ ఏ క్షణమైనా రావొచ్చంటున్నాడు ఇప్పుడు..!

ఒకరోజు వార్నింగ్ ఇస్తారు. వెంటనే కాంప్రమైజ్ అయిపోతారు. ఒకసారి పొట్టుపొట్టు తిడతారు కాసేపాగి ప్రశంసల్లో ముంచెత్తుతారు. కవ్వించేది తనే%%% కాపాడానంటున్నదీ తనే! రెమో ఆయనే రామూ ఆయనే. మనసులో ఏదనిపిస్తే అది చేసే బోళా మనిషి అనుకోవాలా లేక చిన్న పిల్లాడి మనస్తత్వమని సరిపెట్టుకోవాలా..? ఫస్ట్ టర్మ్‌లో నన్ను అందరూ ఆడుకున్నారు. నా అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తొక్కాలని చూశారు. సెకండ్ టర్మ్‌లో నా టైమొచ్చింది. ఇప్పుడు మిమ్మల్నందరినీ తరిమితరిమి కొడతా.. తిక్క పుట్టిస్తా.. అని ఇటీవలే తన ప్లాన్ ఆఫ్ యాక్షన్‌పై ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు డొనాల్డ్ ట్రంప్. ఆయన మనస్తత్వం ఏ పరిస్థితిలో ఉందో చెప్పడానికి ఇదొక్క ఉదాహరణ చాలు.తన విచిత్ర విన్యాసాలతో ఇంటా గెలవలేక, రచ్చా గెలవలేక సతమతమౌతున్నారు అమెరికా అధ్యక్షుడు. నో కింగ్స్ డే పేరుతో జరిగే ఇమ్మిగ్రెంట్ల ఆందోళనతో అంతర్గతంగా ఆగమాగమైపోతోంది అగ్రరాజ్యం అమెరికా. అటు ట్రంప్ మాత్రం మిగతా దేశాల్లో యుద్ధ సన్నివేశాలకు తనదైన డైరెక్షన్ ఇస్తూ బ్యాక్‌డోర్ పాలిటిక్స్ చేస్తూ అభాసుపాలౌతున్నారు. ఇలా కిందామీదా పడుతున్న అమెరికా అధ్యక్షులవారికి

మిగతా 2లో



## డ్రగ్స్ పై యుద్ధం... ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం:

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై యుద్ధం ప్రకటిస్తున్నామని, ఈ పోరాటంలో ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని, వారిని తొక్కుకుంటూ ముందుకెళతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ పూర్తిగా గాలికొదిలేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడినందుకు టీడీపీ కార్యాలయంపై దాడులు చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గురువారం నాడు గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ముఠా కక్షలకు తావులేదు. రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అణచివేసింది తెలుగుదేశం పార్టీయే. మతసామరస్యాన్ని కాపాడతాం, విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించం. గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం చెబుతాం" అని సీఎం ఉద్ఘాటించారు.

గంజాయి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా కలిసిరావాలని కోరారు. "ప్రజలను మెప్పించి ఓట్లు వేయించుకోవాలి కానీ, తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశవ్యాప్తంగా పండిన మొత్తం గంజాయిలో 50 శాతం

మిగతా 2లో

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా..

- ఐఎస్ఎస్ నుంచి భారత్‌కు ప్రత్యేక సందేశం!
- యాక్సియం-4 మిషన్‌లో ఐఎస్ఎస్‌కు చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా
- 28 గంటల ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రంలోకి అడుగు
- అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యక్తిగా శుభాంశు ఘనత



**హైదరాబాద్:** పార్టీ నుండి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న కులగణన పత్రాలను తగులబెట్టారని, దీనిని తీవ్రంగా పరిగణించినట్లు చెప్పారు. పార్టీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తే, దానికి కూడా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తీన్మార్ మల్లన్నను పార్టీ

మిగతా 2లో




2లో

## డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

- ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్ హబ్‌గా మారితే విఫలమైనట్టేనన్న ముఖ్యమంత్రి
- గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తామని ప్రమాణ స్వీకారం రోజే చెప్పానన్న రేవంత్
- డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

## ప్రజలు మాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారు:



2



2లో

## హిందీ ఏ భారతీయ భాషకూ వ్యతిరేకి కాదు:అమిత్ షా

# ఒకచేత్తో యుద్ధం..

# మరో చేత్తో సీజ్‌ఫైర్..

ఇండియా కూడా చాచికొట్టనంత పనిచేసింది. నేనొస్తే యుద్ధాల్ని ఆపేస్తానంటూ ఎన్నికల ముందు శాంతికాముకుడిలా ఫోజు కొట్టిన డొనాల్డ్ ట్రంప్.. పవర్లోకొచ్చాక ఆ దిశగా ప్రయత్నాలు చేశారో లేదో గానీ.. ప్రయత్నించినట్టు కలరింగ్ మాత్రం ఇస్తూనే ఉన్నారు.
ముఖ్యంగా ఇండియా-పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపిన పెదరాయుడ్ని తానేనంటూ 14 సార్లు చెప్పినా చాటింపు వేసుకున్నారు. తర్వాత %+%-7 సమ్మిట్‌లో పాల్గొని వెనక్కొస్తూ అమెరికా అధ్యక్షుడికి తిరగమాత పెట్టేశారు మన మోదీ. దాయాది దేశం రిక్వెస్టు మేరకే కాల్పుల విరమణకు ఒప్పుకున్నామని, ఇందులో అమెరికా రోల్ ఎక్కడా లేదని ఖరాఖండిగా చెప్పేసినప్పుడు ట్రంప్ మొహం కందగడ్డగా మారిపోయ్యుండొచ్చు.
అంతెందుకు%ౌ% లేటెస్ట్ బ్రేకింగ్ న్యూస్ ప్రస్తావనకే వద్దాం. డెమొక్రటిక్ పార్టీ మేయర్ ప్రైమరీ ఎన్నికల ఫలితాల్లో భారత సంతతికి చెందిన 33 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ సంచలన విజయం సాధించారు. న్యూయార్క్ నగర రాజకీయాల్లో ఇదొక అనూహ్య పరిణామం. రాజకీయ ఉద్ధండుడు, మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోను సైతం ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచిన మమ్దానీ ట్రంప్ మేస్టారుకు మాత్రం పిచ్చోడుగా కనిపిస్తున్నాడు. డెమొక్రటిక్ పార్టీ పైనా.. ఆ పార్టీలోని నేతలపైనా అక్కసు వెళ్లగక్కుతూ ట్రంప్ వేసిన సెటైర్లు%ౌ% ఆయన పిన్నబుద్ధిని మళ్లీ బైటపెట్టేశాయి. జోహ్రాన్ మామ్దానీ 100 శాతం కమ్యూనిస్ట్ పిచ్చోడు అంటూ ట్రంప్ చేసిన విమర్శలు, ఆయన ఆడిన వెటకారం ట్రంప్ ఒరిజినల్‌ని బైటపెట్టేసింది. గిల్లేదీ ఆయనే తర్వాత ఆయింట్‌మెంట్ పూసేది కూడా ఆయనే. యుద్ధం చేద్దామా అని రెచ్చగొట్టేదీ ఆయనే.. ఇప్పుడు వార్ వద్దని ఆపిందీ ఆయనే. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్ టార్గెట్‌గా రెండువారాలుగా ట్రంప్ ఆడుతున్న గేమ్ మామూలు గేమ్ కాదు. కాల్పుల విరమణకు పిలుపునిచ్చి ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల్ని కీలుబొమ్మలను చేసి ఆడించారా..? అనే డౌట్లు పుట్టించింది ట్రంప్ తీరు. ఇరాన్‌పైకి ఇజ్రాయెల్‌ను ఎగదోయడమే కాదు.. తనకు తాను యుద్ధానికి దిగి ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌ని కడిగి కళ్లాపి జల్లానంటూ లేని మీసాన్ని మెలేశారు. మరణమా శరణమా ఏదో ఒకటే నీకు ఛాయిస్ అంటూ ఇరాన్‌కి వార్నింగ్ ఇచ్చినట్టే ఇచ్చి%ౌ% వైమానిక దాడులు వెంటనే ఆపేయాలంటూ ఇజ్రాయెల్‌పై కస్సుబుస్సులాడారు. ఎందుకు మొదలెట్టినట్టు..? ఎందుకు విరమించినట్లు ? ఇరాన్ సంధికొచ్చిందా.. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గాయా అంటే అదీలేదు. విచిత్రం ఏంటంటే ఎప్పుడూలేనిది ఈసారి తన జిగ్రీ దోస్త్ ఇజ్రాయెల్‌పైనే కోప్పడ్డం ట్రంప్ మైండ్‌సెట్‌పై డౌట్లు పుట్టిస్తోంది. అలాగని బుర్రలో ఏదనిపిస్తే అది చేసే బోళా మనిషి అనుకోడానికీ లేదు. ఎందుకంటే.. ట్రంప్ కెరీర్‌లో శునక విశ్వాసాల కంటే నక్క నాటకాలే ఎక్కువ. ఎందుకు, ఎవర్ని, ఎప్పుడు, ఎలా ప్రేమిస్తాడో తెలీదు. ఆ వెంటనే ఎందుకు కటీఫ్ చెబుతాడో తెలీదు. మోదీ ఈజ్ మై క్లోజ్ ఫ్రెండ్ అంటారు%ౌ% అదే నోటితో ఐ లవ్ పాకిస్తాన్ అని యుగళగీతం ఎత్తుకుంటారు. ప్రపంచ తీవ్రవాదానికి అడ్డాగా మారి, ఒసామాబిన్ లాడెన్‌ను జేబులో దాచిపెట్టుకున్న పాకిస్తాన్‌ను సైతం చంకనెత్తుకున్న చరిత్రుంది ట్రంప్ సారుకు. ముద్దొచ్చినప్పుడు%ౌ% పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్‌ను పిలిచి డిన్నర్ మీటింగ్‌లో కూర్చోబెట్టుకుంటారు. కట్‌చేస్తే%ౌ% మాకు తెలీకుండా న్యూక్లియర్ బాలిస్టిక్ మిస్సైళ్లను తయారుచేసుకుంటావా అని అదే పాకిస్తాన్ మీద కన్నెర్ర జేస్తారు.
మొన్నామధ్య వలసదారులతోనే మనకీ ఇక్కట్లు అంటూ.. ఇమ్మిగ్రెంట్ల ఏరివేతకు తెగబడ్డారు. సోషల్ మీడియా ఖాతాల్ని పరిశీలించి సచ్ఛీలురుగా తేలితేనే వీసాలిస్తాం అంటూ మన విద్యార్థులపై బ్రహ్మాస్త్రం ప్రయోగించారు. విదేశీ స్టూడెంట్స్‌కు అడ్మిషన్లు ఇస్తారా అంటూ.. హార్వర్డ్ యూనివర్సిటీకి వార్నింగ్ ఇచ్చినప్పుడు కామెడీ పీస్‌లాగే అనిపించారు. సో%ౌ% అపరిచితుడు సినిమాలో రెమో ఆయనే రామూ ఆయనే. గజినీ కంటే ఘోరంగా ఉంటూ ప్రపంచదేశాల్ని తిక్క పుట్టిస్తోంది ట్రంప్ గారి ట్రాన్స్‌ఫర్మేషన్. అమెరికా అధ్యక్షుడ్ని మన కేఏ పాల్‌తో పోలిక పెట్టాల్సి రావడం ఒక పరాకాష్ట!

# మనపై బాధ్యత ఉంచారు, ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి: మంత్రి లోకేశ్

ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే ఉత్పత్తి కావడం, దానికి విశాఖపట్నం కేంద్రంగా మారడం తీవ్ర ఆవేదన కలిగించింది" అని ఆయన అన్నారు. గంజాయికి బానిసలవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల మెడికల్ షాపుల్లో కూడా మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. "గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా 'ఈగల్' పేరుతో డేగ కన్ను వేసి ఉంచుతాం. ఇప్పటికైనా మారకపోతే అలాంటి వారు రాష్ట్రంలో ఉండేందుకే అనర్హులు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు నెలకొల్పాం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే '1972' నంబర్‌కు మెసేజ్ పంపితే తక్షణమే రక్షణ చర్యలు తీసుకుంటాం. మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో 2 శాతాన్ని డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలకు కేటాయిస్తాం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సినీనటులు కూడా ముందుకు రావాలని, ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.
సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.
రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.
తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.
గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (%చీ+ూం%), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

విద్యాసంస్థల్లో డ్రగ్స్ కనిపిస్తే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం" అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చరించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా ఎంచుకోవచ్చని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు. గంజాయి సాగు, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ 'ఈగల్' బృందం నిరంతరం నిఘా పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండ పాల్గొనడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. "ఎంత బిజీగా ఉన్నప్పటికీ, యువతకు మంచి సందేశం ఇవ్వాలనే తపనతో, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే ఆకాంక్షతో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు" అని అన్నారు. ఈ సదస్సులో నిర్మాత దిల్‌రాజు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం 2025 సందర్భంగా గురువారం నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హీరోలు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, దిల్ రాజు, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇకపై నార్కొటిక్ బ్యూరోను.. ఈగల్‌గా పిలుస్తామని.. ఎక్కడ గంజాయి కనిపించినా ఈ ఈగల్ పట్టుకుంటుందని సిఎం అన్నారు. రాష్ట్రంలోని పలు కాళాశాలలు, పాఠశాలల ముందు ఉండే కిరాణా షాపుల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారని%ౌ% స్కూళ్లు, కాలేజీల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం హెచ్చరించారు. ఏ స్కూల్, కాలేజీలో డ్రగ్స్, గంజాయి దొరికినా.. యాజమాన్యంపైనా కేసులు పెడతామని, వారిపై చర్యలు తీసుకుంటామని సిఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. స్కూళ్లు, కాలేజీ యాజమాన్యాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం 2025 సందర్భంగా గురువారం నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హీరోలు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, దిల్ రాజు, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. "తెలంగాణ అంటే ఉద్యమాలు, పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం" అని అన్నారు.
రాష్ట్రంలోని పలు కాళాశాలలు, పాఠశాలల ముందు ఉండే కిరాణా షాపుల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారని%ౌ% స్కూళ్లు, కాలేజీల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం చెప్పారు. ఏ స్కూల్, కాలేజీలో డ్రగ్స్, గంజాయి దొరికినా.. యాజమాన్యంపైనా కేసులు పెడతామని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫీజులు తీసుకోవడమే కాదు.. విద్యార్థులు ఏం చేస్తున్నారో చూసే బాధ్యత కూడా మీదేనని సిఎం రేవంత్ అన్నారు. తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు. డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాపై అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం 2025 సందర్భంగా గురువారం నగరంలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హీరోలు రామ్ చరణ్, విజయ్ దేవరకొండ, దిల్ రాజు, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇకపై నార్కొటిక్ బ్యూరోను.. ఈగల్‌గా పిలుస్తామని.. ఎక్కడ గంజాయి కనిపించినా ఈ ఈగల్ పట్టుకుంటుందని సిఎం అన్నారు. రాష్ట్రంలోని పలు కాళాశాలలు, పాఠశాలల ముందు ఉండే కిరాణా షాపుల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారని%ౌ% స్కూళ్లు, కాలేజీల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం హెచ్చరించారు. ఏ స్కూల్, కాలేజీలో డ్రగ్స్, గంజాయి దొరికినా.. యాజమాన్యంపైనా కేసులు పెడతామని, వారిపై చర్యలు తీసుకుంటామని సిఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు.

## హిందీ ఏ భారతీయ భాషకూ వ్యతిరేకి కాదు:అమిత్ షా

హిందీ ఏ భారతీయ భాషకు వ్యతిరేకం కాదని, అది అన్ని భారతీయ భాషలకు స్నేహితుడిలాంటిదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అంతేకాదు దేశంలో ఏ విదేశీ భాషపై వ్యతిరేకత ఉండరాదని కూడా ఆయన అన్నారు. గురువారం ఇక్కడ కేంద్ర ప్రభుత్వ అధికార బాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో అమిత్ షా మట్లాడుతూ, స్థానిక భాషలో వైద్య, ఇంజనీరింగ్ విద్యను బోధించడానికి చొరవ తీసుకోవాలని అన్ని రాష్ట్రప్రభుత్వాలను కోరారు. పరిపాలనా వ్యవహారాలను నిర్వహించడానికి భారతీయ భాషలను ఉపయోగించడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుందని కూడా ఆయన చెప్పారు.' హిందీ ఏ భారతీయ భాషకు వ్యతిరేకం కాదని నేను మనస్ఫూర్తిగా నమ్మతున్నా. అది అన్ని భారతీయ భాషలకు స్నేహితుడిలాంటిది' అని అమిత్ షా చెప్పారు. హిందీ, ఇతర భారతీయ భాషలు కలిసి భాతీయ సంస్కృతి ప్రతిష్ఠను దాని లక్షానికి తీసుకెళతాయని అన్నారు. ప్రతిఒక్కరు కూడా బానిక మనస్తత్వంనుంచి బయటపడాలని, ఒక వ్యక్తి తన సొంత భాషను గొప్పదిగా భావించనంతవరకు లేదా,తన భాషలోతన భావాలను వ్యక్తం చేయనంతవరకు ఆ వ్యక్తి బానిస మనస్తత్వంనుంచి బయటపడలేదని కూడా ఆయన అన్నారు' ఏ భాషనూ వ్యతిరేకించరాదు. అలాగే ఏ విదేశీ భాషనూ వ్యతిరేకించరాదు. అయితే తమ సొంత భాషను గొప్పదిగా చెప్పుకోవాలనే కోరిక ప్రతిఒక్కరిలో ఉండాలి. తన సొంత భాషలో మాట్లాడాలనే కోరిక ఉన్నప్పుడే తన సొంత భాష గురించి ఆలోచించాలనే కోరిక ఉంటుంది' అని హోంమంత్రి అన్నారు. దేశానికి సంబంధించినంతవరకు భాష కేవలం సంభాషించుకునే సాధనం మాత్ర మే కాదని, అది దేశానికి ఆత్మవంటిదని అన్నారు.'భారతీయ భాషలన్నిటినీసజీవంగా ఉంచడంతో పాటుగా వాటిని పరిపుష్టం చేయడం ముఖ్యం. రాబోయే రోజుల్లో అన్ని భారతీయ బాషల కోసం ముఖ్యంగా అధికార భాష కోసం మనం అన్నిప్రయత్నాలు చేయాలి' అని అన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అధికార భాష శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా దేశవ్యాప్తంగా భారతీయ భాషల అభిమానులను అభినందించారు. 1975నుంచి అధికార భాషా విభాగం ప్రయాణంలో ఇది 50వ సంవత్సరమని ఆయన అంటూ, దేశం స్వాతంత్ర్య దినోత్సవ శతాబ్ది వేడులను జరుపుకొనే సమయానికి దేశ ప్రతిష్ఠను తిరిగి మేలుకొల్పడంలో కృషికిగాను దేశ చరిత్రలో అధికార భాషావిభాగం పేరు సువర్ణాక్షరాల్లో లిఖింపబడుతుందని అన్నారు.

## ప్రజలు మాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారు

అమరావతి: వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన (%ఖీశీబఅఙఅశీఅ ర్శీఅవ శ్రీఖఅఇఎవజవశ్రీ-శీజూఎవత్ జూతీశీశ్రత్ఖుఎం%) చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.

## సింధు జలాల కోసం పాక్ విన్నపాలు...

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ ఎన్ని విజ్ఞప్తులు చేసినా, బెదిరింపులకు పాల్పడినా భారత్ తన నిర్ణయం నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ గురువారం నాడు కుండబద్దలు కొట్టారు. పాకిస్థాన్ ఎన్ని లేఖలు రాసినా, వాటిని భారత్ ఏమాత్రం పట్టించుకోదని, ఒప్పంద పునరుద్ధరణపై సమీక్షించే ఆలోచనే లేదని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ ఇటీవల "రక్తం, నీళ్లు ఏకకాలంలో ప్రవహిస్తాయి" అంటూ యుద్ధానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ బెదిరింపులను మంత్రి పాటిల్ తేలిగ్గా కొట్టిపారేశారు. "బిలావల్ రాజకీయ ప్రయోజనాల కోసం తరచూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారు. ఆయన ఉత్తరకుమార ప్రగల్భాలకు మేం భయపడం" అని ఘాటుగా బదులిచ్చారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా గతవారమే ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని ప్రకటించారు.
భారత్ తమకు రావాల్సిన నీటి వాటాను నిరాకరిస్తే యుద్ధమేనని బిలావల్ హెచ్చరించినప్పటికీ, ఉగ్రవాదంపై చర్చలు, సహకారం అవసరమని కూడా ఆయన పేర్కొనడం గమనార్హం. భారత్ రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని వాడుకుంటోందని, ఎఫ్ఏటీఎఫ్ విషయంలో పాక్ పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నించిందని ఆరోపించారు.
ఇదిలావుండగా, కిషన్‌గంగ, రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టుల వివాదాలపై విచారణ ప్రక్రియను ప్రస్తుతానికి నిలిపివేయాలని ప్రపంచ బ్యాంకును భారత్ కోరింది. పహల్గామ్ దాడి తర్వాత ఒప్పందాన్ని సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. దీనిపై ప్రపంచ బ్యాంకు ఇంకా స్పందించాల్సి ఉంది. ఒప్పందం సస్పెన్షన్ అనంతరం పాక్‌తో వాణిజ్యాన్ని కూడా భారత్ నిలిపివేసింది.

## ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం: ఉమ్మడి ప్రకటనపై సంతకానికి రాజ్‌నాథ్ నిరాకరణ

అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది.
సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు.
సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన శుభాంశు శుక్లా.. ఐఎస్ఎస్ నుంచి భారత్‌కు ప్రత్యేక సందేశం!

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భూమిని వీక్షించే అరుదైన అవకాశం దక్కించుకున్న కొద్దిమందిలో ఒకరిగా నిలవడం తన అదృష్టమని భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సంతోషం వ్యక్తం చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఆయన తొలిసారిగా ఐఎస్ఎస్‌లో అడుగుపెట్టారు. భూమి నుంచి సుమారు 28 గంటల సుదీర్ఘ ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న శుభాంశు, అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఐఎస్-ఎస్‌లోకి ప్రవేశించిన వెంటనే అక్కడున్న ఇతర వ్యోమగాములతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శుభాంశు శుక్లా మాట్లాడుతూ, "ప్రియమైన నా తోటి భారతీయులకు నాదొక చిన్న సందేశం. నేను 634వ వ్యోమగామిని. ఇక్కడకు రావడం చాలా గర్వంగా ఉంది.

సత్యమేవ జయతే



# యువత మత్తు పదార్థాల దూరంగా ఉండాలి..








## ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు వలిగారి సాయికుమార్

సత్యమేవ జయతే/హత్నూర: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎన్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు వాలిగారి సాయికుమార్ అన్నారు, హత్నూర మండల కేంద్రమైన హత్నూర గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి చెట్ల మొక్కలు నాటారు,అనంతరం ఆయన మాట్లాడుతూ యువత మద్యానికి మత్తుపదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అక్కడ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు, కళాశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి , మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి**

**అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీ ని జిల్లా ఎస్పి గారితో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...గురువారం జిల్లా యువజన క్రీడల శాఖ ,శిశు సంక్షేమ శాఖ, మరియు పోలీసు శాఖా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి గార్లతో కలిసి జిల్లా కేంద్రం ఎన్ టి ఆర్ చౌరస్తా నుండి బి జే ఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ బారత దేశానికి యువత పట్టు కొమ్మ లాంటి వారని, యువత ఆరోగ్యంగా ఉన్నపుడే కుటుంబము ,దేశం బాగుపదుతుందని , విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మాదక ద్రవ్యాలు వాడటం వల్ల చెడు జరుగుతుందని మన రాష్ట్ర ముఖ్య మంత్రి ,డి జి పి అసెంబ్లీ కేంద్రము నుండి మండల మరియు గ్రామ స్తాయీ వరకు తీసుకెళ్ళి యువతను చైతన్య పరచాలని అన్నారని తెలిపారు. మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా యువజన క్రీడల అధికారి మహమ్మద్ సత్తార్, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు ,పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైను చిచ్చు.. పీచర గ్రామాల మధ్య పవర్ పంచాయితీ




సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మండలంలోని పీచర– ధర్మారం గ్రామాలను జంట గ్రామాలుగా పిలుస్తారు. ఇరు గ్రామాల ప్రజలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటారు. అలాంటి ఈ గ్రామాల మధ్య విద్యుత్ లైన్లు చిచ్చుపెట్టాయి. దీంతో ఇరు గ్రామాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

– కారణం ఏంటంటే..

12 ఏండ్ల క్రితం పీచరలో ప్రభుత్వం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించింది. దీనికి అవసరమైన భూమిని పీచర గ్రామస్తులు కొనుగోలు చేసి సర్కారు అందజేశారు. ఆ దీని కోసం రూ.30 లక్షలు వెచ్చించారు. ఈ సబ్‌స్టేషన్ నుంచి పీచర, ధర్మారం, పారుపల్లిలోని కొంత భాగం, పొట్ట పెల్లి శివారులోని కొంత భాగానికి వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. పీచర గ్రామానికి ప్రత్యేకమైన సింగిల్ ఫేస్, త్రీ ఫేస్ విద్యుత్తు సప్లయ్ లైన్ ద్వారా గ్రామానికి విద్యుత్తు సరఫరా అవుతుంది. అయితే పీచర గ్రామం లాగే, తమ గ్రామానికి కూడా ప్రత్యేకమైన లైను ద్వారా సింగిల్ ఫేస్, త్రీ ఫేస్ విద్యుత్ సప్లయ్ కావాలని ధర్మారం ప్రజలు అధికారులను కోరారు. దీంతో వారికి విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక లైను మంజూరు చేశారు. ఇటీవల విద్యుత్తు లైను నిర్మాణ పనులను కూడా పూర్తి చేశారు. అయితే ధర్మారానికి వెళ్తున్న ప్రత్యేక లైనుకు కనెక్షన్ ఇచ్చే సమయంలో పీచర ప్రజలు అడ్డుకున్నారు. సబ్‌స్టేషన్ కోసం పూర్తి ఖర్చును తామే భరించామని, భూమి ఖరీదులో కొంత భాగాన్ని ధర్మారం గ్రామస్తులు భరించి ప్రత్యేక లైనును తీసుకెళ్లాలని కోరారు. కానీ ధర్మారం గ్రామస్తులు పీచర గ్రామానికి ఎలాంటి డబ్బులు ఇవ్వలేమని తేల్చిచెప్పడంతో ప్రత్యేక లైన్ ద్వారా విద్యుత్తు అందించడం అడ్డుకుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు. దాంతో ఇరు గ్రామాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఇరు గ్రామాల ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఇరు గ్రామాల ప్రజలు పరస్పరం చర్చించుకుని సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ ఇరు గ్రామాల ప్రజలకు సూచించారు.

– అభివృద్ధిలో భాగస్వాములు కానిదే ప్రత్యేక లైను ఇవ్వం

మా గ్రామాభివృద్ధి కమిటీ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం అప్పులు చేసి నిర్మాణానికి సహాయపడిందని పీచరకు చెందిన అబ్బా భూమేష్ అన్నారు. దాంతో అధికారులు మా గ్రామానికి ప్రత్యేక లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అలాగే ధర్మారానికి గ్రామానికి కూడా ప్రత్యేక లైను ఇవ్వాలంటే వారు కూడా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి టీచర్ ఆ గ్రామానికి కొంత ఆర్థిక సహాయం అందించి ప్రత్యేక లైను తీసుకెళ్లాలి.

– రూపాయి ఖర్చు లేకుండా ప్రత్యేక లైను తీసుకెళ్లడం సరికాదు

ఎంతో ఖర్చును భరించి సబ్ స్టేషన్‌ను ఏర్పాటుకు సహకరించామని గ్రామానికి చెందిన తిప్పని శేఖర్ చెప్పారు. ఇప్పటికే ధర్మారం గ్రామానికి విద్యుత్ సరఫరా నడుస్తుంది. ఇంకా ప్రత్యేక లైను కావాలంటే తాము భరించిన ఖర్చులో వారు కొంత భరించాలి ధర్మారం గ్రామస్తులు ఖర్చును భరించలేమని చెప్పడం సరికాదు.

## జడ్చర్ల ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ



సత్యమేవ జయతే – బాలానగర్ మండలం,జడ్చర్ల నియోజకవర్గం.లి %వీ+చీ=జు+టా% నిధులతో రూ.20 లక్షల అంచనాతో గ్రామానికి నూతన పంచాయతీ భవనంబాలానగర్ మండలంలోని బిల్డింగ్ తండా గ్రామంలో %వీ+చీ=జు+టా% నిధుల కింద మంజూరైన రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ %–%"ప్రతి గ్రామానికి పంచాయతీ భవనం ఒక కేంద్ర బిందువుగా ఉండాలి. ఈ భవనం గ్రామ అభివృద్ధి, ప్రజల అవసరాలను తీర్చే దిశగా ఉపయోగపడుతుంది. మా ప్రభుత్వ లక్ష్యం గ్రామస్థాయిలో మౌలిక వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే.ఇప్పటికే ఎన్నో గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మించాం. బిల్డింగ్ తండా గ్రామపంచాయతీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సేవలోకి తీసుకురావాలని కోరుతున్నాను," అని చెప్పారు.

## మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం.. ఈ విషయంలో ఎవరినీ క్షమించం. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**పిల్లల భవిష్యత్తు కోసం మాదకద్రవ్య నిర్మూలన అత్యవసరం**

**మాదకద్రవ్య నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**సినీ పరిశ్రమ ద్వారా మాదకద్రవ్య నిర్మూలనపై అవగాహన పెంపొందింపు**

**రాజాపూర్‌లో మాదకద్రవ్య నిర్మూలన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**





సత్యమేవ జయతే – రాజాపూర్ మండలం,జడ్చర్ల నియోజకవర్గం.ంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు రాజాపూర్ మండల కేంద్రంలోని %గ్రూ ఎూ% పాఠశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలన ర్యాలీలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధక సదస్సుకు ఆహ్వానించిన సిఐ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఖమ్మం మరియు ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి ఇక్కడకు దిగుమతి అవుతుండటం చాలా విచారకరం. చిన్న వయసులోనే పలు పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

## అధికారుల సమావేశంలో మహిళ ఎమ్మెల్యేకు దక్కని గౌరవం



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు , కలెక్టర్ల సమావేశంలో అధికారులు వ్యవహరించిన తీరుపై మహిళ ఎమ్మెల్యే ఇబ్బంది పడ్డారు. దీంతో అసహనానికి గురైన ఆమె వేదిక నుంచి దిగి అధికారుల పక్కన కూర్చున్నారు. గురువారం ఆదిలాబాద్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లతో వివిధ శాఖ పనితీరుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, కలెక్టర్లు వేదికపైన కూర్చున్నారు. అదే సమయంలో సమావేశానికి వచ్చిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి కి వేదిక చివరన కూర్చున్నారు.

అధికారుల రాకపోకలతో ఆమె ఇబ్బంది పడి కిందకు వచ్చి అధికారుల పక్కన కూర్చున్నారు. గమనించిన బోథ్ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ వేదిక దిగివచ్చి తన కుర్చీలో కూర్చోవలసిందిగా సూచించారు. సహచర ఎమ్మెల్యే సూచనల మేరకు కోవలక్ష్మి తిరిగి వేదికపై వెళ్లి కూర్చున్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆర్టీవో కార్యాలయం పై ఏసీబీ దాడులు

సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రోడ్డు రవాణా సంస్థ అధికారి(ఆర్టీవో) కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ ఏసీబీ) అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. వినియోగదాల నుంచి ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్టీవో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని సమాచారంతో గురువారం ఒక్కసారిగా కార్యాలయంపై అటాక్ చేశారు.ఈ సందర్భంగా ఆర్టీవో కార్యాలయ ఏజెంట్ లుగా వ్యవహరిస్తున్న ఏజెంట్ల సంఘం అధ్యక్షుడితో పాటుగా ఓ అధికారికి సంబంధించిన ఇద్దరు డ్రైవర్లు, ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు ఏ పనికి ఎంత తీసుకుంటున్నారు? అధికారులకు ఎంత ఇస్తున్నారు? అనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ దాడులు సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉంది.

సత్యమేవ జయతే


# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025

# పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ సత్యప్రసాద్

సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : జగిత్యాల జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్‌పీసీ) 2025 పోస్టర్‌ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాలను వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలని పేర్కొన్నారు.

ఈ పోటీని హరిత్, ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.

– పోటీ ఐదు విభాగాలలో..

1. 1వ తరగతి నుండి 5వ తరగతి,
2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు.



ఈకో మిత్ర %ట్టజూం://వఛీఎఱతీఖఎ.ఖజూజూ/అంజూఔ%/ అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషల్లో క్విజ్ అందుబాటులో ఉంటుందని.. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్‌లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతీ విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము, బీసీ వెల్ఫేర్ అధికారి సునీతా, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# నాడు ఇందిరా ప్రకటించిన ఎమర్జెన్సీ.

# నేడు మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ.




**ఖూని అవుతున్న రాజ్యాంగ హక్కులు.**

**దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్ళు పూర్తైన సందర్భంగా**

**నాటి కాంగ్రెస్ ప్రకటిత ఎమర్జెన్సీ, నేటి అప్రకటిత బిజెపి ఎమర్జెన్సీ- ప్రజల కర్తవ్యం.వికారాబాద్ జిల్లా కేంద్రంలో సెమినార్...**

ఆర్ మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం వికారాబాద్ లో సెమినార్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి. ఆర్ మహిపాల్ మాట్లాడుతూ

ఆనాటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి ఈ రోజుకు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో మరోసారి గుర్తు చేసుకోవలసిన అవసరం వున్నది. ఎమర్జెన్సీ విధించినప్పుడు మొత్తం ప్రజాస్వామిక హక్కులన్నింటినీ కాలరాశారు. కార్మిక సంఘాల నాయకులందరిని నిర్బంధించారు. సమ్మెలు చేయకూడదని చెప్పారు. ప్రతిపక్షనాయకులందరినీ జైళ్ళలో పెట్టారు. నిరసన కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణచివేసే చర్యలకు పాల్పడ్డారు. ఆ నేపథ్యంతో పెద్దఎత్తున ప్రజలు మొత్తం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి, ఎన్నికల్లో ఓడించారు.

ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న పాలక బిజెపి ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం సిగ్గు చేటు.

బిజెపి,మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నది. రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తుంది. ప్రజాస్వామిక హక్కుల్ని నిరాకరిస్తున్నది. లౌకికతత్వానికి వ్యతిరేకంగా మతోన్మాద రాజకీయాల్ని నడుపుతున్నది. సామాజిక న్యాయానికి భిన్నంగా అసమానతలు పెంచిపోషిస్తున్నది. జర్నలిస్టులను,విద్యార్థి ఉద్యమ నాయకులను జైళ్ళలో పెట్టి ఉపా చట్టం క్రింద నిర్బంధించింది.

ప్రతిపక్ష నాయకుల మీద రాజ్యాంగ సంస్థలనుపయోగించి కేసులు,జైళ్ళపాలు చేయడం వంటి అప్రజాస్వామిక చర్యలను కొనసాగిస్తున్నది.

తమ రాజకీయ ప్రయోజనాలకోసం ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ నాయకులు ఇందిరాగాంధీకి ఎమర్జెన్సీకి మద్దతునిచ్చారు.

ఆనాడు కాంగ్రెస్‌కు, ఇందిరాగాంధీకి అనుకూలంగా ఆర్ఎస్ఎస్ వ్యవహరించిన తీరును ఆనాడే సుబ్రహ్మణ్యస్వామి బయటపెట్టాడు.హిట్లర్ వారసత్వంతో కూడిన బిజెపి ఈనాడు కూడా ప్రజాఉద్యమాలను అణిచివేస్తున్నది. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, మతోన్మాద భావాలతో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్నది.ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎట్లయితే పోరాటం చేశారో, ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న బిజెపి నియంతృత్వ, నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వున్నది.

ఆనాడు ఎమర్జెన్సీలో సిపిఎం నాయకులు పెద్దఎత్తున ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు. కేరళలో ప్రజలు ముందుండి పోరాటం చేశారు. ఎకె గోపాలన్ పార్లమెంటులో నిరసన వ్యక్తం చేశాడు. సిపిఎం నాయకులనందరినీ నిర్బంధించి జైళ్ళలో పెట్టిన పరిస్థితి ఆనాడు కొనసాగింది. దాన్ని ఎదుర్కొని సిపిఎం పోరాడిరది. ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ పేరుతో ఈ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలనంతా సంఘటితం చేసి, ఈ నయా ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరంవున్నది.

ఈ నేపథ్యంలో దేశవ్యాప్తతంగా సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ జిల్లా కేంద్రంలో జరిగిన సెమినార్ పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, సుదర్శన్, నవీన్ కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ కేంద్రంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే అరుణతార అన్నారు. బిచ్కుంద లోని గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ కూడలి మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ వద్ద బిజెపి పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల మురికి కాలువల నిర్మాణం తో పాటు రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించి అర్ధంతరంగా నిలిచిపోవడంతో రోడ్డు ప్రయాణించే వాహనదారులు, ప్రజలు దుమ్ము ధూళితో రోగాల బారిన పడుతున్నారు.పనులను అప్పజెప్పిన కాంట్రాక్టర్‌కు బిల్లులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, దీంతో సదరు కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా ఆపేసి వెళ్లిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. బిచ్కుంద మున్సిపల్ కేంద్రంతోపాటు మద్నూర్, పిట్లం మండలాల్లో కూడా నిలిచిపోయిన



సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిచ్కుంద మండలం అధ్యక్షుడు శెట్టిపల్లి విష్ణు, జిల్లా సెక్రెటరీ కాలకుంట్ల రాము, జాదవ్ పండరి, పీరాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సలాబత్పూర్ చెక్‌పోస్ట్‌పై ఏసీబీ అధికారుల దాడులు.. భారీగా నగదు స్వాధీనం



కామారెడ్డి : కామారెడ్డి జిల్లా మద్నూరు మండలంలోని సలాబత్పూర్ అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్ పోస్ట్ వద్ద ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తమ సిబ్బందితో కలిసి ఏకకాలంలో చెక్‌పోస్ట్‌పై దాడులు చేపట్టారు. గురువారం ఉదయం 10 గంటల వరకు సోదాలు కొనసాగాయి. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రైవేట్ వ్యక్తులను నియమించుకొని లారీ డ్రైవర్ల నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. దాడి చేసిన సమయంలో ఏఎంవీవైగా కవిత కానిస్టేబుల్గా మొయినుద్దీన్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తాము సోదాలు నిర్వహిస్తున్న సమయంలో అక్కడ వీరు ఏర్పాటు చేసుకున్న ఓ బాక్స్‌లో 39 వేల రూపాయలు లారీ డ్రైవర్లు తమకు తాముగా వేశారని తెలిపారు. ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులలో ఒకరి వద్ద 28,000 మరొకరి వద్ద 24 వేల రూపాయలు మొత్తం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పి వెల్లడించారు. ఈ నివేదికలను ఉన్నతాధికారులకు పంపించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సోదాల్లో ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, నాగేష్, వేణు కుమార్ ఉన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం : బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్






సత్యమేవ జయతే – తాండూర్ తాండూర్ : మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, తాండూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ఐబీలో మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

మత్తుకు బానిస బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి, యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి, ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు. సమాజం నుంచి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం, వాడకంపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందని వెల్లడించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, యాంటీ-డ్రగ్ కమిటీలకు , డయల్ 100, 1908 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య, ఎంఈవో ఎస్ మల్లేశం, నాయకులు సూరం రవీందర్ రెడ్డి, సిరంగి శంకర్, మాసాడి తిరుపతి, సుందిల్ల భూమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలం : ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్




సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపల్లి యుగంధర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుగంధర్ హాజరై మాట్లాడుతూ.. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిరంతరం నిరుద్యోగ సమస్యలు, ఉపాధి అవకాశాలపై ఉద్యమాలు పోరాటం నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని, ఇచ్చిన హామీలు మరిచిపోయిందన్నారు. ఏటాకోటి ఉద్యోగాల మాట నీటి మూటలుగా అయ్యాయన్నారు. కరీంనగర్ ఎంపీ హెూంశాఖ సహాయ మంత్రిగా ఉండి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, ఈ ప్రాంతానికి ఒక పరిశ్రమ కూడా తీసుకురావడం లేదన్నారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులందరికీ అందించాలన్నారు. అర్హులైన వారికి కాకుండా ఇతరులకు అందిస్తే ఏఐవైఎఫ్ చూస్తూ ఊరుకోదని, ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు చెంచల రవి, లక్కిరెడ్డి సురేందర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, పైడిపల్లి శశికుమార్, వెంకటేష్, హరీష్, రాజు, తిరుపతి, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పరామర్శ



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : కారేపల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ గురువారం పరామర్శించారు. వెంకిట్యాతండాలో అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ సంస్మరణ కార్యక్రమానికి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఆర్పించారు. కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యంను అందజేశారు. అదే గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు వాంకుడోత్ గోపాల్ సోదరుడు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం జర్పుల లాలు ఇంట్లో తేనీటి విందు స్వీకరించారు.

మాజీ ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, సొసైటీ ఉపాధ్యక్షుడు దారావత్ మంగీలాల్, మాజీ సర్పంచులు బానోత్ శంకర్, భూక్య రంగారావు, గుగులోత్ భగవాన్‌లాల్, ఇస్లావత్ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేశ్, నాయకులు అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, జాల సాంబ, కదారి ఉపేందర్, బుజ్జి, బానోత్ బాలు నాయక్, మాలోత్ శోభన్ బాబు, డాక్టర్ బాబులాల్, జర్పుల జగన్, ఆంగోతు రవికుమార్, బానోత్ ప్రేమ్ కుమార్, బానోత్ వెంకట్రాం, బానోత్ రమేశ్, డిష్ రవి, గుగులోత్ శ్రీను, భూక్య కిశోర్, గుగులోత్ సోనియా పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

శుక్రవారం 27 జూన్ 2025

# యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమే : జడ్జి ఎన్.ప్రశాంతి

సత్యమేవ జయతే – మధిర

మధిర : యువత మాదక ద్రవ్యాలు వాడితే భవిష్యత్ అంధకారమేనని, కావునా వాటిని వాడకుండా ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడులో షేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ తయారు చేయడం, రవాణా చేయడం, వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల అలవాట్లను తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో గమనించాలన్నారు. వారు చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించాలన్నారు. యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాల్లో



ఇరుక్కుని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఉద్యోగులు, ప్రజలు మాదక ద్రవ్యాలు వాడే వాళ్లని ప్రోత్సహించవద్దని, ఒకవేళ వాడిన వారు మారడానికి ఉన్న అవకాశాలు అన్నింటినీ పరిశీలించి వారికి అవగాహన కల్పించాలన్నారు. మారకద్రవ్యాలు విక్రయిస్తూ పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు గోపాలరావు, స్థానిక మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, పారాలీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్ నెలకొల్పాలని న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఎస్‌కే ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ లేకపోవడం వల్ల ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల మార్కెట్ కు అనుసంధానంగా సబ్ మార్కెట్ పై ఆధారపడాల్సి వస్తుందన్నారు. జూలూరుపాడు మండలంలో శాశ్వత మార్కెట్ లేకపోవడం వల్ల భద్రాచలం, మణుగూరు నుంచి వచ్చే రైతాంగమంతా ఖమ్మం పోవాల్సి వస్తుందని, ఇక్కడ వర్కర్స్ బయట మార్కెట్ కు వెళ్లి పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇక్కడ కార్మికులకు, రైతాంగానికి శాశ్వత మార్కెట్ యార్డ్ నెలకొల్పడం వల్ల ఆ సమస్య పరిష్కారం




అవుతుందన్నారు. అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న శాశ్వత మార్కెట్ ఏర్పాటు కోసం అధికారులు, ప్రభుత్వం కృషి చేయడం లేదన్నారు. గతంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం సమర్పించినప్పుడు గత నెల చివరినాటికే మార్కెట్ వస్తుందని హామీ ఇవ్వడంతో దశల వారి ఆందోళనలు నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మార్కెట్ రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మార్కెట్ పై ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, లేనిచో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వన్ రోజు రమేశ్, మండల నాయకులు గోపి, కూరాకుల నరసింహారావు, జాటోతు నరసింహారావు, సీతయ్య, కల్తి నరసింహారావు, కల్తీ రామయ్య, శీలం రవి పాల్గొన్నారు.

# నిషేధిత మాదక ద్రవ్యాలు వాడితే కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు...

**నిషేధిత మాదక ద్రవ్యాలు వాడితే కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు...**

**విద్యార్థులు బాల్య దశనుండి విద్యతో పాటు క్రీడారంగంలో కూడా రాణించాలన్నారు...**

**ఎస్సై భరత్ భూషణ్...**

సత్యమేవ జయతే – గుమ్మడిదలషేధిత మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం గుమ్మడిదల శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ ఉన్నత పాఠశాలలో గుమ్మడిదల సబ్ ఇన్స్పెక్టర్ జి. భరత్ భూషణ్ ఆధ్వర్యంలో నిషేధిత మాదక దవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ భూషణ్ విద్యార్థులతో మాట్లాడుతూ... సమాజం మారాలంటే మార్పు ఇంటి నుండే మొదలవ్వాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు అందరికీ అవగాహన కల్పించాలన్నారు ప్రతి విద్యార్థి వారి ఇంటి నుండే నిషేధిత ప్రమాదకరమైనటువంటి మాదక ద్రవ్యాల గురించి తల్లిదండ్రులతో సూచించాలన్నారు. కుటుంబ సభ్యులు మత్తుకు



బానిసలు కాకుండా చేయడం వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలన చేసే సత్తా కలిగిన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపక బృందం విద్యార్థులు, పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీకి నేటికి 50 సంవత్సరాలు




సత్యమేవ జయతే – బాలనగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా నేడు బాలనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమర్జెన్సీకి నేటికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థి యువజన సమ్మేళనంకు ముఖ్యఅతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి పద్మజ రెడ్డి గారు పాల్గొన్నారు..

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పద్మజా రెడ్డి గారు మాట్లాడుతూ

ఆనాటి కాంగ్రెస్ పార్టీ భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరినామిల్లుతున్న సమయంలో ప్రజాస్వామ్యన్నీ హత్య చేసి , అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగన్నీ పక్కన పెట్టి , సర్వ అధికారాలు తమ చేతిలోకి తీసుకుని, నియంతృత్వం తో దేశాన్ని ఎలాలని ఒక కుట్ర తో ఇందిర గాంధీ ఎమర్జెన్సీ విధించడం మనందరికీ తెలిసిందే..

ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ దురాగతాలను నేటి భవిష్యత్ తరాలకు తెలియజేస్తూ , ఆనాడు ఈ దురాగతాలకి వ్యతిరేకంగా పని చేసిన ప్రజాస్వామ్య లిపోరాట యోధులను గుర్తు చేసుకుంటూ వారందరికీ వందనాలు తెలియజేశారు

# సంచలనం సృష్టించిన నవ వరుడు హత్య కేసులో 9 మంది నిందితుల అరెస్ట్



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసును జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావుతో కలిసి తేజేశ్వర్‌ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడయ్యింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి కారు, రెండు ఎరుకలి కొడవళ్లు, కత్తి, రూ. 1.20 లక్షల నగదు, పది మొబైల్ ఫోన్లు , జీపీఎస్ ట్రాకర్‌ను స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘువీరారెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో మంచి స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ సమావేశాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం రసబస.





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్ జిల్లా ధారూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గ్రామ కమిటీల నియామకాల సమావేశం రస భస జరిగింది. సమావేశానికి హాజరైన పిసిసి అబ్జర్వర్.మెంబర్ నరేందర్ ను ఆడుకున్నారు. పీసీసీ అబ్జర్వర్ట్స్ కారును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఆయన కు రఘువీరారెడ్డి ని పదవి ఇవ్వాలి డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం వాయిదా.వేసిన నాయకులు.సమావేశం ను బహిష్కరణ చేశారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని ప్రారంభించిన మంత్రి సీతక్క




సత్యమేవ జయతే – ములుగు ములుగు : జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తంగేడు మైదానం వద్ద ర్యాలీని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ర్యాలీ డీఎల్ఆర్ గార్డెన్ వరకు కొనసాగింది.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి డాక్టర్ పి. షబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జీ, అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి







సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ఈరోజు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి టీపీసీసీ అబ్సర్వర్ నరేందర్ గారు హాజరైనారు ఈ సందర్భంగా కొత్తగా కమిటీలు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి పదవులు కేటాయిస్తామని అదేవిదంగా కార్యకర్తల కష్ట ఫలితంగా వికారాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారని శ్రీ. గడ్డం. ప్రసాద్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికయ్యారని కార్యకర్తల కృషి వల్ల మాత్రమే ఇది జరిగిందనీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ %జ%. సత్యనారాయణ గారు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు , నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## సేవాస్ఫూర్తితో జన్మదిన వేడుకలు

**- మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు**

**- కార్మికులకు చీరలు పంపిణీ....**



సత్యమేవ జయతే గుమ్మడిదల గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోనీ ప్రాథమిక పాఠశాలలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతోన్న విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి, గ్రామ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. "మైత్రి ఫౌండేషన్ ద్వారా గతంలో గుమ్మడిదల మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాం. ముఖ్యంగా అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు, ప్రజలకు కార్మికులకు అవసరమైన విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాం. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు మా ఫౌండేషన్ కట్టుబడి ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల మొండి వైఖరి వీడాలి.. కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్




సత్యమేవ జయతే – కొల్లాపూర్ కొల్లాపూర్ : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేయకుంటే భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. రెండవ రోజు దీక్షలను టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ ప్రారంభించారు. ఈ దీక్షలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం నియోజవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, సీనియర్ జర్నలిస్టులు బచ్చలకూర కురుమయ్య, సిపి నాయుడు, రమణ, రామకృష్ణ, వెంకట రాములు, శివ కేశవులు, గోవిందు, స్వాములు, తరుణ్, మల్లేష్, సురేంద్ర తదితరులు కూర్చున్నారు.దీక్ష శిబిరానికి సంఘీభావంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, బీఎస్పీ జిల్లా కోశాధికారి బంకలి దాసు, బీఎస్పీ జిల్లా నాయకులు కళ్యాణ్, మునిస్వామిలు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఆవోపా, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్వీ శేఖర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ డికె మాదిగ ఎన్జీవో అధినేత కలబంద శేఖర్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన ప్రొసీడింగ్ ప్రకారం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక మంత్రి జర్నలిస్టులపై కక్షపూరిత వైఖరి చూపిస్తున్నారని వారు మండిపడ్డారు.

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. 20 నుంచి 30 సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం చాలా అన్యాయం అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు జర్నలిస్టులను వాడుకొని వదిలేసిందన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణమ్మలు మాట్లాడుతూ.. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం మొండి వైఖరిని వీడాలని వారు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా పరిధిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయన్నారు. కానీ మంత్రి నియోజక వర్గంలో జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు లేకపోవడం విచారకరమన్నారు. వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు చేసే పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి మాట్లాడుతూ.. జర్నలిస్టులు చేస్తున్న దీక్షలు న్యాయమైనదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ దృష్టికి మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు అశోక్ మాట్లాడుతూ చిన్న చిన్న ఉద్యోగస్తులకు కూడా పిఎఫ్ లు ఉన్నాయి కానీ జర్నలిస్టులకు ఎలాంటి భద్రత సౌకర్యాలు లేవన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కార అయ్యేంతవరకు మా సంఘం మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు. బీఎస్పి నాయకులు, ఆవోపా నియోజవర్గ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాయకులు బ్రహ్మయ్య , చందన శ్రీను, భజరంగదల్ నాయకులు పులి భరత్, బాలు వాసవి క్లబ్, బీఆర్ఎస్వీ, బిఆర్ఎస్ ఎస్సీ సెల్, ఎన్జీవో సంఘాలు, ప్రముఖ డాక్టర్ రామచంద్రంలు, ఏబీవీపీ నాయకులు భరత్ యాదవ్ మద్దతు ప్రకటించారు.

## బెల్ట్ షాపులపై ఉక్కుపాదం : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : మునుగోడు పరిధిలోని గ్రామాల్లో బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీసులకు మరోమారు సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ఇటీవల పలివెల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించిన సందర్భంలో పలువురు మహిళలు గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ మేరకు గురువారం మునుగోడులోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరోమారు బెల్ట్ షాపుల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. మొదటగా మునుగోడు మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపు నిర్వాహకుల జాబితా సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత చెడు మార్గం వైపు వెళ్లడానికి మద్యం కారణమవుతుందన్నారు. నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నిర్మూలించిన తర్వాతే గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని, ఆ వాతావరణాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి అనునిత్యం ప్రయత్నం చేస్తూనే ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

# భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి






సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : భవిష్యత్ బాగుండాలంటే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని, ఇందులో భాగంగా నల్లగొండలో రూ.34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే సీఎంతో దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఏం కావాలన్నా సహకారం

డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగాపై దృష్టి పెట్టాలని సూచించారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలన్నారు. పట్టణంలోని ప్రకాశం బజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నట్లు, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఏం కావాలన్నా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా, మంత్రిగా సహకారం అందించనున్నట్లు వెల్లడించారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండ

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ.. మిషన్ పరివర్తన్ కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని, డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100కు ఫోన్ చేసి తెలుపాలన్నారు. నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు ఎస్పీ రమేశ్, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : విద్యార్థులు స్థిరమైన లక్ష్యంతో ప్రణాళికాయుతంగా చదివి జీవితంలో స్థిరపడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం వర్సిటీలో విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 21వ సెంచరీ అకాడమి రాబోయే మూడు సంవత్సరాల పాటు విద్యార్థులకు అందించే పోటీ పరీక్షల ఎంవోఓ ఒప్పంద ప్రతాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, అకాడమి వ్యవస్థాపక చైర్మన్ కృష్ణప్రదీప్ పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహన, సమయ పాలన, నిరంతర శ్రమతో విజయాలు అందుకోవాలని సూచించారు.

అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకుని విజయపథంలో ముందుకు సాగాలన్నారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. విద్యార్థులు తమ ఐచ్ఛిక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమవుతుందని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో కలెక్టర్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి వర్సిటీ ఎప్పుడు అండగా ఉంటుందని, విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్రస్టీ కనెక్ట్ డైరెక్టర్ డా.సురేశ్ రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ హనుమంతరావు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వైద్య సిబ్బందిని హెచ్చరించారు. గురువారం రామన్నపేట ప్రభుత్వ దవాఖానాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనుమతులు తీసుకోకుండా గైర్హాజరైన వైద్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. వార్డులను పరిశీలించి శానిటేషన్ బాగులేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పారిశుధ్యంను మెరుగుపరచాలని ఆదేశించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్‌కు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తుందని, మంచినీరు బయట కొనుక్కొని రావాల్సి వస్తుందని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే సమస్యలను పరిష్కదిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి సేవా దృక్పథంతో పని చేయాలని, సహజ కాన్పులను పెంచాలని సూచనలు చేశారు. ఆస్పత్రి మరమ్మతులపై సంబంధిత ఇంజినీర్ అధికారులతో నివేదిక తెప్పించుకుని మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డాక్టర్ దేవేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, హెడ్ నర్సు రాణి, సోలి, సువర్ణ ఉన్నారు.

## ఉద్యోగం పోవడంతో.. రైల్వే ట్రాక్‌పై కారుతో యువతి హల్‌చల్



సత్యమేవ జయతే – శంకర్‌పల్లిశంకర్‌పల్లి : రైలు పట్టాలపై కారు నడుపుతూ ఒక యువతి హల్‌చల్ చేసిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ ట్రాక్‌పై కారు నడుపుతూ వెళుతుండగా రైల్వే ఉద్యోగులు, స్థానికులు గమనించి శంకర్‌పల్లి రైల్వే స్టేషన్, నాగులపల్లి రైల్వే స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో వచ్చే రైళ్లను ఎక్కడికక్కడ నిలిపివేశారు. కారుతో ట్రాక్‌పై హల్‌చల్ సృష్టించడంతో.. రైళ్లు రెండు గంటలు ఆలస్యంగా నడిచాయి. విషయం తెలుసుకున్న శంకర్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యువతిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆమె ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోకి చెందిన వోమికా సోనీగా గుర్తించారు. ఉద్యోగం పోయినందున మతిభ్రమించి అలా ప్రవర్తించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమెను చేవెళ్లలోనే ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షల నిమిత్తం తరలించడం జరిగింది. ఆమె ఎందుకు అలా ప్రవర్తించిందో వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చాక తెలుస్తాయని పోలీసులు చెప్పారు.

# మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలి..
# తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనుల ఆందోళన






సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : మండలంలోని సాలార్‌పూర్ గ్రామ సమీపంలో గల సర్వే నెంబర్ 97లో చేపట్టిన అక్రమ మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలని రేకులకుంట తండాకి చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, మైనింగ్ పనులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ ముంతాజ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. సాలార్‌పూర్, రాంనుంతల, ఎడవెల్లి మూడు గ్రామాల అటవీ శివారులలో, తప్పుడు సర్వేలు నిర్వహించి కంపెనీ యాజమాన్యం మైనింగ్ ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారని తెలిపారు. రాంనుంతల, సాలార్‌పూర్, ఎడవెల్లి గ్రామాలకు సంబంధించిన అటవీ భూములను అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఇది వరకు మైనింగ్ ఏర్పాటు కోసం అనుమతులు తీసుకోనే క్రమంలో%ొ% గవర్నమెంట్ ఈసీ అభ్యంతరం తెలిపారని, తప్పుడు ఎన్ఓసీ, కోఆర్డినస్ సమర్పించి అనుమతులు పొందిన్నట్లు వారు ఆరోపించారు. మూడు గ్రామాల్లో పూర్తి స్థాయిలో భూ సర్వే చేపట్టాలని, తప్పుడు పత్రాలు సమర్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గతంలో ఈ మైనింగ్ గురించి సంబంధింత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా పనులు నిలిపివేశారని గిరిజనులు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల మైనింగ్ పనులను తిరిగి ప్రారంభించారని దీంతో రేకులకుంట తండాలోని ప్రజలతోపాటు పశువులకు, అటవీ జంతువులకు రక్షణ లేకుండా పోతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్‌నాయక్, తులసీరాం, బీచ్యా, హున్యా, రాజు, గణేశ్, రాజా, లలిత, సీత, జమానీ, జంప్లీ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలి.. తహసీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనుల ఆందోళన
సత్యమేవ జయతే – రంగారెడ్డి
రంగారెడ్డి : మండలంలోని సాలార్‌పూర్ గ్రామ సమీపంలో గల సర్వే నెంబర్ 97లో చేపట్టిన అక్రమ మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలని రేకులకుంట తండాకి చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, మైనింగ్ పనులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ ముంతాజ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. సాలార్‌పూర్, రాంనుంతల, ఎడవెల్లి మూడు గ్రామాల అటవీ శివారులలో, తప్పుడు సర్వేలు నిర్వహించి కంపెనీ యాజమాన్యం మైనింగ్ ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారని తెలిపారు. రాంనుంతల, సాలార్‌పూర్, ఎడవెల్లి గ్రామాలకు సంబంధించిన అటవీ భూములను అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఇది వరకు మైనింగ్ ఏర్పాటు కోసం అనుమతులు తీసుకోనే క్రమంలో%ొ% గవర్నమెంట్ ఈసీ అభ్యంతరం తెలిపారని, తప్పుడు ఎన్ఓసీ, కోఆర్డినస్ సమర్పించి అనుమతులు పొందిన్నట్లు వారు ఆరోపించారు. మూడు గ్రామాల్లో పూర్తి స్థాయిలో భూ సర్వే చేపట్టాలని, తప్పుడు పత్రాలు సమర్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
గతంలో ఈ మైనింగ్ గురించి సంబంధింత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా పనులు నిలిపివేశారని గిరిజనులు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల మైనింగ్ పనులను తిరిగి ప్రారంభించారని దీంతో రేకులకుంట తండాలోని ప్రజలతోపాటు పశువులకు, అటవీ జంతువులకు రక్షణ లేకుండా



పోతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్‌నాయక్, తులసీరాం, బీచ్యా, హున్యా, రాజు, గణేశ్, రాజా, లలిత, సీత, జమానీ, జంప్లీ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి..
# ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు.

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమీషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి డిఫాల్ట్ స్టేట్ స్థితికి దిగజార్చారని మండిపడ్డారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్ష్మని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్ధాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు



ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం %–% బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం %–% బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు.

పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

# జగిత్యాల జిల్లాలో కొండెక్కిన చింత చిగురు ధరలు.. కిలో ఎంతంటే?

సత్యమేవ జయతే – జగిత్యాలజగిత్యాల : గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా దొరికే చింత చిగురు ప్రస్తుతం ధర కొండెక్కి మరింత ప్రియమైంది. కేజీ ధర 200 పలుకుతుంది. ఒకప్పుడు హైదరాబాద్ జంట నగరాలలో పెద్ద పెద్ద పట్టణాల్లో చింతచిగురు మార్కెట్లో విక్రయిస్తుండేవారు. కానీ, ప్రస్తుతం జిల్లా కేంద్రంలో కూడా చింతచిగురును అమ్ముతున్నారు. గతంలో గ్రామాల్లో ఇంటి ఆవరణలోని పెరట్లో, రోడ్లకు ఇరువైపున, వ్యవసాయ బావి దగ్గర చింత చెట్లు ఉండేవి.

నేడు చింత చెట్లు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో గతంలో



ఉచితంగానే చింతచిగురును తెంపుకునేవారు. కానీ ప్రస్తుతం చింతచిగురుకు డిమాండ్ ఏర్పడింది. జిల్లా కేంద్రాలే కాక మున్సిపాలిటీ, మండల కేంద్రాల్లో సైతం చింతచిగురు విక్రయిస్తున్నారంటే డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాగా, చింత చిగురు, పెసరపప్పు, వట్టి చాపలు, చింత చిగురు చెట్ని సాంబార్లో ఎక్కువగా కలిపి రుచి కోసం వంట చేస్తుంటారు. ఆరోగ్యానికి కూడా చింత చిగురు ఎతో మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# మా భూములు మాకు కావాలి.. నినదించిన ఫార్మా బాధిత రైతులు



సత్యమేవ జయతే – యాచారం యాచారం: మా భూములు మాకు కావాలని, రైతులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, హైకోర్టు ఆర్డర్‌ను వెంటనే అమలు చేయాలని ఫార్మా బాధిత రైతులు నినదించారు. ఫార్మా బాధిత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఫార్మా బాధిత గ్రామాలైన మేడిపల్లి, నానక్ నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన రైతులు గురువారం ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఇబ్రహీంపట్నంలో ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఫార్మాసిటీ భూములను ఫ్యూచర్ సిటీకి ఉపయోగిస్తామనడం పట్ల రైతులు సమావేశమయ్యారు. రైతులకు భూములు ఇచ్చేది లేదని ఆయన చేసిన వ్యాఖ్యలను రైతులు తప్పుపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఫార్మాసిటీకి ఇవ్వని భూములను తీసుకోవద్దని, ఫార్మాకు ఇవ్వని భూముల జోలికి రాకుండా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రైతులు మూకుమ్మడిగా నినదించారు.

గతంలో రైతుల వెంట ఉండి ఫార్మాసిటీకి వ్యతిరేకంగా ఉద్యమం చేసిన నాయకులు నేడు పదవులు రాగానే ఫార్మా రైతులకు అన్యాయం చేయాలని చూడడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా బాధిత రైతుల సమస్యలను పట్టించుకోకపోతే మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు వారు హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవుల సరస్వతి మాట్లాడుతూ.. ఫార్మాసిటీ భూములను ఫ్యూచర్ సిటీకి వాడుకుంటామని ఎమ్మెల్యే చెప్పడం చట్ట విరుద్ధమని ఆమె అన్నారు. ఫార్మాసిటీ భూములను ఫ్యూచర్ సిటీకి ఎలా ఉపయోగిస్తారని ఆమె ప్రశ్నించారు. ఫార్మాసిటీ కోసం ఇవ్వని భూములను రైతుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అట్టి 2500ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి వెంటనే తొలగించాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఫార్మాసిటీకి భూములు ఇవ్వని రైతులందరికీ ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. రైతు బీమా పంట రుణాలతో పాటు ప్రభుత్వ పథకాలను వర్తించేలా చూడాలన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన అధికారులకు ఇప్పటికే నోటీసులు అందినట్లు ఆమె గుర్తు చేశారు. రైతుల భూముల జోలికి రావద్దని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, సామ నిరంజన్, కుందారపు సత్యనారాయణ, వినోద్ కుమార్ రెడ్డి, అచ్చిరెడ్డి, సందీప్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పాపిరెడ్డి గడ్డం యాదయ్య, గడ్డం కుమార్, రైతులు ఉన్నారు.

# కొండాపూర్ సీఐగా సుమన్ కుమార్, ఎస్ఐగా సోమేశ్వరీ బాధ్యతలు స్వీకరించారు



సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ సీఐగా సుమన్ కుమార్, ఎస్ఐగా సోమేశ్వరీ బాధ్యతలు స్వీకరించారు. కొండాపూర్ సీఐగా విధులు నిర్వహించిన వెంకటేశం సదాశివపేట సీఐగా బదిలిపై వెళ్లారు. అలాగే ఇప్పటి వరకు కొండాపూర్‌లో ఎస్ఐగా పనిచేసిన భరత్ కుమార్ రెడ్డి వికారాబాద్ జిల్లా చన్‌గొమ్ముల్ పోలీస్ ష్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. దీంతో కొండాపూర్ ఎస్ఐగా సోమేశ్వరి సంగారెడ్డి జిల్లా అమిన్‌పూర్ పీఎస్ నుంచి బదిలిపై వచ్చారు.

ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ ఫిర్యాదుదారులు ఎవరైనా నేరుగా పోలీస్ ష్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. అలాగే మండలంలోని ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని, గాంజా, మత్తుపానీయాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గ్రామంలో ఎవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. చట్టని ఎవ్వరు చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న నేరగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్: ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

# అమ్మాయిలు ఆకాశమే హద్దుగా ఎదగాలన్నదే ఆమె ఆశయం!







**పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. పేదరికం చదువును చంపేస్తుంది. కుటుంబ పరిస్థితులు బాల్య వివాహాన్ని ప్రోత్సహిస్తాయి. అజ్ఞానం, అమాయకత్వం లైంగిక వేధింపులను నిలదీయలేని పిరికితనాన్ని నింపుతాయి. వీటన్నిటి నుంచి విముక్తి లభిస్తేనే.. అమ్మాయిలు చదువుకుంటారు, ఉద్యోగాలు చేస్తారు, సాధికారత సాధిస్తారు. 'వాయిస్ ఫర్ గర్ల్స్' లక్ష్యం అదేనంటున్నారు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు అనూష భరద్వాజ్.**

అమ్మాయి పెద్ద మనిషి అయిపోగానే ఆంక్షలు మొదలవుతాయి. 'ఇలా ఉండాలి. అది చేయొద్దు. ఇది చేయొద్దు. బయటికి పోవద్దు. అబ్బాయిలతో మాట్లాడొద్దు' వగైరా వగైరా హద్దులు గీస్తారు. చిన్న వయసులో అయితే తక్కువ కట్నంతో పెండ్లి అవుతుందని తల్లిదండ్రులు అనుకుంటారు. వివాహానికి ఒప్పుకొని తీరాలని ఆడపిల్లలపై ఒత్తిడి చేస్తారు. దీనివల్ల వాళ్లు చదువులకు, మంచి భవితకు దూరం అవుతారు. చదువుకునే అమ్మాయిల ఆలోచనల్ని పెండ్లి నుంచి తప్పించి ఉన్నత విద్య, మంచి భవిష్యత్ వైపు నడిపించడమే 'వాయిస్ ఫర్ గర్ల్స్' ఆశయం.

**గ్రామీణులే లక్ష్యం..**

ఆడపిల్లలకు చదువు ప్రాధాన్యం చెప్పి.. బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, గృహ హింస పట్ల అవగాహన కల్పించడం ద్వారా లైంగిక సమానత్వం సాధించవచ్చు. అందుకే, వాయిస్ ఫర్ గర్ల్స్ బాలికలు చదివే విద్యా సంస్థలకు వెళ్లి అమ్మాయిల ఆలోచనల మార్పునకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. గ్రామీణ బాలికలకు బయటి అవకాశాల గురించి తెలియదు. కాబట్టి గ్రామీణ ఇంటర్, డిగ్రీ విద్యార్థులపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. ఇప్పటికే, 75 గవర్నమెంట్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నాం. దాదాపు 200 విద్యా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. ఆ ఆవరణలలో ఏడాదికి మూడు క్యాంపులు నిర్వహిస్తాం. మొదటి క్యాంప్‌లో టీనేజ్‌లో వచ్చే శారీరక మార్పుల గురించి తెలియజేస్తాం. ఆడపిల్లల ఆరోగ్య సమస్యలు, పీరియడ్స్ సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి అవగాహన కల్పిస్తాం. వాళ్ల సందేహాలు నివృత్తి చేస్తాం. రెండో క్యాంప్‌లో చదువు, కెరీర్ గురించి అవగాహన కల్పిస్తాం. అమ్మాయిలు కాలేజ్ చదువుకు దూరం కావడానికి ప్రధాన కారణం పెండ్లి. ఈ ప్రమాదాన్ని తప్పించుకుంటే విశ్వవిద్యాలయాల మెట్లెక్కుతారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధిస్తారు. నిజానికి, అమ్మాయిలంతా మంచి కెరీర్‌నే కోరుకుంటారు. కానీ, దాన్నెలా సాధించాలో తెలియదు. అందుకే చదువుకుంటే జరిగే మేలు ఏమిటన్నది ముందుగా తెలియాలి. 'పెండ్లి కంటే చదువే ముఖ్యం' అనే భావన వాళ్లలో పెంపొందించాలి. మూడో క్యాంప్‌లో మేం చేస్తున్నది అదే.

**'నో' చెప్పాల్సిందే**

శారీరక, మానసిక, లైంగిక హింస గురించి చాలామందికి సరైన అవగాహన లేదు. లైంగిక వేధింపులకు గురవుతున్నా అర్థం చేసుకోలేరు. అర్థమైనా 'నాదే తప్పేమో' అని భయపడతారు. ఆ హింసను గుర్తించి, విశ్వసనీయ వ్యక్తులతో ఎలా పంచుకోవాలో బోధిస్తాం. చట్టప్రకారంగా ఎలా రక్షణ పొందాలో వివరిస్తాం. 'నో' చెప్పడం నేర్పిస్తాం. ఫలానా డియోడరెంట్ వాడితే చాలు.. అమ్మాయిలంతా వెంటపడతారని భ్రమ పడిపోయే అబ్బాయిలు తిరస్కరణను ఫెయిల్యూర్‌గా భావిస్తారు. అమ్మాయి ఎందుకు కాదన్నదనే కోణంలో ఆలోచించరు. నెగెటివ్ ఉద్వేగాన్ని బుర్రనిండా నింపుకొని ఆత్మహత్య దాకా పోతున్నారు. 'నన్ను లవ్ చేయాల్సిందే' అని భయపెడుతున్నారు. 'నో.. చెప్పడం ఆమె హక్కు' అని గ్రహించడం లేదు. రిజెక్షన్, ఫెయిల్యూర్ సాధారణం అని అబ్బాయిలకు తెలియజెప్పాలి. ఆ దిశగానూ మేం కృషి చేస్తున్నాం.

**సఖి.. శిక్షణ**

పైన చెప్పిన మూడు క్యాంప్‌లలో పాల్గొన్న అమ్మాయిల్లో ఆసక్తి ఉన్నవాళ్లను 'యంగ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ (సఖి)'కు ఎంపిక చేస్తాం. వివిధ విద్యా సంస్థల్లో శిక్షణ ఇచ్చేందుకు వారిని పంపుతాం. సఖి (వలంటీర్) వయసు, విద్యార్థినుల వయసు ఒకటే కావడం వల్ల వాళ్ల మధ్య ఏర్పడే రిలేషన్‌షిప్ బ్యూటిఫుల్‌గా ఉంటుంది. బిడియం మాయమై పోతుంది. 'అక్కా! క్లాత్ వాడితే అసౌకర్యంగా ఉంది, ఏం చేయాలి?', 'మా పొరుగింటాయన ఇబ్బంది పెడుతున్నాడు. ఎవరికి చెప్పాలి?', 'ఐఏఎస్ కావాలంటే ఏం చదవాలి?'.. ఏ సందేహమైనా నిస్సంకోచంగా ముందుంచుతారు. 'ఏ ప్రశ్న అడగాలన్నా అడగండి. తెలిసినంత చెబుతాను. తెలియనిది తెలుసుకుని చెబుతాను' అని సఖి ప్రోత్సహిస్తుంది. కాలేజ్ సురక్షితమైన ప్రదేశం. కాబట్టి అమ్మాయిలు ఓపెన్ అవుతారు. ఆ ఆవరణలోనే ఏదైనా సమస్య ఉంటే మేనేజ్‌మెంట్ జోక్యాన్ని కోరతాం. ఇలా శిక్షణ గొలుసుకట్టుగా సాగిపోతుంది. మా సఖి నుంచి ఇతర ఆడపిల్లలు కూడా స్ఫూర్తి పొందుతారు. 'ఈ అక్క చదువుకుంటున్నది. కాన్ఫిడెన్స్‌తో ఉన్నది. ధైర్యంగా మాట్లాడుతున్నది. నేనూ ఈ అక్కలా కావాలి' అని మిగతా ఆడపిల్లలు కోరుకుంటారు. ఇలా, ఇప్పటి వరకు రెండున్నర లక్షల మందికి అవగాహన కలిగించాం.

# కూతుర్ని అందంగా ముస్తాబు చేయాలన్న సరదా.. ఆ అమ్మను సెలబ్రెటీగా మార్చేసింది !







బిడ్డ కోసం మొదలుపెట్టిన కుట్టుపనిలో.. ఒక బ్రాండ్ స్థాయికి ఎదిగారు. సినిమాలు చూస్తూ, పత్రికలు తిరగేస్తూ.. వినూత్నమైన దుస్తులు కుట్టారు. ఇప్పుడు సినిమా పాటలకు, టీవీ తారలకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. పదో తరగతితో చదువు ఆగిపోయినా.. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఇమేజ్ సృష్టించుకున్నారు రజితా రాజ్ రావుల. చిన్నప్పుడే, పదో తరగతిలో ఉండగానే నా పెండ్లయ్యింది. వెంటనే తల్లినయ్యాను. నా బిడ్డ నాకు బొమ్మలా తోచేది. ఆటబొమ్మలకు దుస్తులు తొడిగి అందంగా ముస్తాబు చేసినట్టు, కూతుర్ని వింతవింత దుస్తులతో అలంకరించడమే నాకు తెలిసిన ఆటా పాటా. మా అత్తగారి పాత చీరలు కత్తిరించి, చేతితోనే రకరకాల దుస్తులు కుట్టేదాన్ని. మా ఆయన కూడా నాలాగే మురిసిపోయేవాడు. మా అమ్మాయి పెద్దయ్యేకొద్దీ.. లంగా, జాకెట్, గౌన్, ఫ్రాక్స్, లంగా-ఓణీ కుట్టడం మొదలు పెట్టాను. తన కోసమే కుట్టుపని కూడా నేర్చుకున్నాను. పెయింటింగ్స్ అంటే చిన్నప్పటి నుంచీ ఇష్టం. దీంతో పాప దుస్తులపై బొమ్మలేసి సరదా తీర్చుకున్నాను. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తోపాటు ఎంబ్రాయిడరీ వర్క్ కూడా మొదలుపెట్టాను. మా ఆయన రైల్వేలో సెక్షన్ ఇంజినీర్‌గా చేసేవాడు. అప్పుడు మేము కాజీ పేటలో ఉండేవాళ్లం. తనకు సీనియర్ సెక్షన్ ఇంజినీర్‌గా ప్రమోషన్ వచ్చింది. సికింద్రాబాద్‌కు బదిలీ చేయడంతో ఇక్కడికి (మల్కాజిగిరి) వచ్చాం. అప్పటికి మా పాప అయిదో తరగతి చదువుతున్నది. తన స్కూల్ డ్రెస్‌లు, ఫ్యాన్సీ డ్రెస్‌లు నేనే కుట్టేదాన్ని. చూసినవాళ్లంతా బాగున్నాయి అనుకునేవారు. తమ పిల్లలకూ కుట్టిపెట్టమని అడిగేవాళ్లు. హైదరాబాద్‌లో ఇంటి ఖర్చులు ఎక్కువ. పాకెట్ మనీ వస్తుంది. కాలక్షేపం కూడా. దీంతో కుట్టడం మొదలుపెట్టాను.

**మ్యాగజైన్లే నా డిజైన్లు**

వివిధ పత్రికల్లో కొత్తకొత్త దుస్తులు కనిపించేవి. సినిమా పాటల్లో హీరోయిన్లు వైవిధ్యమైన దుస్తులు ధరించేవారు. అవే నా ఫ్యాషన్ పాఠాలు. అచ్చంగా అలాంటి మెటీరియల్‌ను మార్కెట్లో కొని, మక్కికి మక్కి అదే డిజైన్‌లో డ్రెస్ కుట్టేదాన్ని. నేను కుట్టిన దుస్తులను ఫంక్షన్లు, పండుగలకు ధరించేవారు ఇరుగూపొరుగూ. అలా ఒకరి నుంచి మరొకరు తెలుసుకుని.. ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారు. మళ్లీ మళ్లీ కుట్టించుకునేవారు. దీంతో నాకు చేతినిండా పని దొరికింది. ఆదాయం బాగానే ఉండేది. కానీ, వచ్చిన ఆర్డర్లన్నీ కుట్టే తీరిక ఉండేది కాదు. అదే సమయంలో 'అక్కా మాకూ నేర్పించవా ప్లీజ్?' అని అమ్మాయిలు వచ్చేవారు. కాదనలేక, టైలరింగ్ చేస్తూనే టైలర్ ట్రైనర్‌గా మారాను. పిల్లల్ని స్కూల్‌కి పంపాక ఇంటి దగ్గరే టైలరింగ్, ఎంబ్రాయిడరీ క్లాసులు చెప్పాను. ఇరవై సంవత్సరాల నుంచీ శిక్షణ ఇస్తూనే ఉన్నాను. నా దగ్గర నేర్చుకున్న వాళ్లలో కొంతమంది ఇంట్లోనే తమకు కావాల్సినవి కుట్టుకుంటున్నారు. కొంతమంది కుట్టుపనితో తమ కాళ్లపై తాము నిలబడ్డారు. నాలుగు రాళ్లు సంపాదించుకుందామని మొదలుపెట్టిన వ్యాపకం వందలమందికి జీవనాధారం అయ్యింది. ప్రపంచం మారుతున్నది. మార్కెట్ పెరుగుతున్నది. అవసరాలు అధికం అవుతున్నాయి. కాలానికి అనుగుణంగా.. నలుగురు పనివాళ్లను పెట్టుకుని డిజైనర్ డ్రెస్‌లు తయారు చేయాలని నిర్ణయించుకున్నా.

**నేనొక బ్రాండ్**

పది లక్షల రూపాయలు రుణం తీసుకుని అయిదేండ్ల క్రితం వర్క్‌షాప్ ప్రారంభించాను. మగ్గం వర్క్స్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, కస్టమైజ్డ్ డిజైన్స్ చేస్తున్నా. మా ఇంట్లో వాళ్ల పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాలతో 'చోర్స్' అనే బ్రాండ్ సృష్టించాను. డిజైనర్ వేర్ తీసుకువచ్చాను. మొదలుపెట్టిన కొత్తలో బిజినెస్ బాగుండేది. అంతలోనే కరోనా వచ్చింది. వ్యాపారం ఆగిపోయింది. వేలవేల అద్దెలు కట్టాల్సి వచ్చింది. దీంతో బాగా నష్టపోయాను. లాక్‌డౌన్ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించాను. అమ్మకాలు మళ్లీ పెరిగాయి. ప్రస్తుతం, పద్నాలుగు మంది పని చేస్తున్నారు.

**సినిమాల్లో నా డ్రెస్**

ఏ సినిమా పాటలు చూసి నాలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పోయానో.. అవే సినిమాల్లో ఇప్పుడు నా డ్రెస్‌లు కనిపిస్తున్నాయి. 'సమ్‌వన్ బిహైండ్' సినిమాలో పాట కోసం మూడు దుస్తులు ఇచ్చాను. టీవీ సీరియల్స్, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, సక్సెస్ మీట్స్‌లో.. యాంకర్లకు డ్రెస్‌లు డిజైన్ చేసి ఇస్తున్నాను. 'జీవన జ్యోతి', 'జానకి కలగనలేదు' సీరియల్స్‌కు కాస్ట్యూమ్స్ ఇచ్చాను. ఆ పరిచయాలతో, సొంత అవసరాలకూ సీరియల్ నటీమణులు నా దగ్గరికి వస్తున్నారు. ఆ పరిచయాలకు తోడు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, గూగుల్‌లో డ్రెస్‌లు ప్రమోట్ చేస్తున్నాను. ఫ్యామిలీ కాంబో, మదర్ అండ్ చైల్డ్ కాంబో, హల్దీ, సంగీత్, బ్రైడల్, ఫొటోషూట్‌కి బాగా డిమాండ్ ఉంది. ఈవెంట్‌కు తగ్గట్టుగా దుస్తులు తీర్చిదిద్ది ఇస్తున్నాను.

**విజయ రహస్యం**

కాలాన్ని బట్టి కొత్త కొత్త ఫ్యాషన్లు పరిచయం అవుతూ ఉంటాయి. వాటిని ఫాలో అయితేనే మన పేరు నిలబడుతుంది. ఇదొక్కటే నా విజయ రహస్యం. ఇరుగుపొరుగుతో మొదలైన అమ్మకాలు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, దుబాయ్ దాకా విస్తరించాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్లు తీసుకుని దేశ విదేశాల్లో ఉన్నవాళ్లకు కొరియర్ చేస్తున్నా. నా కష్టమర్లే నా ప్రచారకర్తలుగా మార్కెట్ పెంచారు. గుర్తు చేసుకుంటే ఈ గెలుపు ఎంత ఆనందంగా ఉందో!

# ఈ క్లిప్స్‌తో చిటికెలో మీకు నచ్చిన రకంగా జడ వేసుకోండి!

జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ ట్విస్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. జడ వేసుకోవడం వచ్చినా రాకపోయినా.. హెయిర్ స్టైల్ మాత్రం ఫ్యాషన్‌గా ఉండాలని కోరుకుంటారు చాలామంది. ఇష్టం కదా అని రకరకాల జడలు చిటికెలో వేసుకోవడం రావాలంటే కష్టమే. అందుకే అనుకున్నదే తడవుగా ఎవరి జడను వాళ్లే సరికొత్తగా అల్లుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి 'క్లోవర్ డక్‌బిల్ క్లిప్స్'. ఒక పొడవైన క్లిప్‌లో మూడు, నాలుగు చిన్న క్లిప్పులు ఉంటాయి. పెద్ద క్లిప్పును జుట్టుకు పెట్టాక, పైన పాయలను తీసి మెలివేసి ఈ చిన్న క్లిప్పులలో పెట్టవచ్చు. జుట్టు ముందు భాగంలో ఈ తరహా క్లిప్‌తో ఓ పక్కగా జడ వేసుకుంటే, మరో క్లిప్ అందంగా కనిపించడంతో పాటు అందులోని పాయలు వెరైటీగా అనిపిస్తాయి. కొత్త రకం జడను తలపిస్తాయి. ఈ జడపిన్నును వెనకవైపు పెడితే ఫ్రెంచ్ ప్లెయిట్ తరహాలో జడ అల్లుకోవచ్చు. అలాగే చిన్న చిన్న జడలు అల్లి ఈ చిన్న క్లిప్పుల్లో అమర్చినా వెరైటీ తలకట్టు ఆవిష్కృతం అవుతుంది. ఇదే తరహాలో హెయిర్ బ్యాండ్లూ తయారవుతున్నాయి. అంటే సాధారణ హెయిర్ బ్యాండ్‌లాగే దీన్నీ పెట్టుకోవచ్చు. బ్యాండ్ పైన చుట్టూ చిన్న చిన్న క్లిప్పులు ఉంటాయి. ఈ 'క్లిప్ హెయిర్ బ్యాండ్' లోపల వెంట్రుకలను పాయలు చేసి పెడితే విభిన్నమైన లుక్ మన సొంతం అవుతుంది.



# కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామె అమ్మ !

'నేను.. గే' అని కొడుకు చెబితే..'నువ్వు ఎవరైతేనేం.. నా బిడ్డవే' అంటూ ఆ తల్లి అండగా నిలిచింది. 'ఇక్కడ అవమానాలుంటాయ్. దేశం వదిలి వెళ్లిపో' అని తల్లి హెచ్చరిస్తే..'నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడా కొడుకు. 'ఆ పోరాటానికి నేను మద్దతుగా నడుస్తా' అని మాటిచ్చింది తల్లి. ఇరుగు పొరుగు హేళన చేసినా, బంధుమిత్రులు అంగీకరించకున్నా తన బిడ్డను పై చదువులకు ప్రోత్సహించింది. ఆ అమ్మ పేరు ముకుంద మాల. కన్నవారు దూరమైన ఎల్‌జీబీటీ బిడ్డలెందరికో ఇప్పుడామే అమ్మ! ఆ తల్లి అంతరంగం..నేను ఒక బహుళజాతి కంపెనీలో ఉన్నత ఉద్యోగిని. చదువుకునే రోజుల్లో (విశాఖపట్నంలో) రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యురాలిని కూడా. హాస్పిటల్స్‌కు వెళ్లి రక్తం అవసరం ఉన్న పేషెంట్స్ గురించి జనానికి ఉత్తరాలు రాసేవాళ్లం. కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆహారం అందించేవాళ్లం. ఆ తర్వాత, ఉద్యోగం చేస్తూనే సమాజానికి కొంత సమయం కేటాయించాను. నా వంతుగా హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం, మందులు ఇప్పించాను. స్కూల్ ఫీజులు కట్టాను. హోమ్స్‌లోని పిల్లలకు ఏ సమస్య వచ్చినా వాటిని తీర్చడా నికి నిర్వాహకులకు సాయపడ్డాను. ఆ పిల్లలు అందరిలా పెరగాలి. మంచి పౌరులు కావాలన్నది నా కోరిక. ఉద్యోగం కారణంగా ఏదైనా ఎన్జీవోలో పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకునే అవకాశం లేదు. నా అవసరం ఉన్న సంస్థలతో కలిసి ప్రయాణిస్తున్నాను.



**సమస్య కాదు.. సహజం**

ఓ రోజు మా అబ్బాయి తనే ముందుకొచ్చి. 'నేను గే' అని చెప్పాడు. అప్పుడు, నేను భయపడలేదు. ఏమవుతాడో అని ఆందోళన చెందలేదు. 'నువ్వు నా బిడ్డ. తప్పక నిన్ను సపోర్ట్ చేస్తాను' అని ధైర్యం చెప్పాను. ఇక్కడ అర్థం చేసుకునే జనం ఉండరు కాబట్టి దేశం వదిలి వెళ్లిపొమ్మన్నాను. 'లేదు. నా హక్కుల కోసం ఇక్కడే పోరాడతా' అన్నాడు. నా బిడ్డ పోరాటానికి నేను మద్దతుగా నడిచాను. 2012 నుంచి ఎల్‌జీబీటీ కమ్యూనిటీ నిర్వహించే ప్రతి 'ప్రైడ్ మార్చ్'లో మా బాబుతో కలిసి పాల్గొన్నాను. అప్పటి నుంచీ మా అబ్బాయిని సపోర్ట్ చేయడమే కాదు, తనలాంటి వాళ్లందరి కోసం పని చేయడం మొదలు పెట్టాను. ఎవరూ లైంగికతను ఎంచుకుని పుట్టరు. లైంగికత పుట్టుకంత సహజం. గేగా ఉండాలనుకోవడం తన ఇష్టం. తన ఆలోచనలను బలవంతంగా మార్చాలని నేను కనుక అనుకుని ఉంటే, వాడి జీవితం దారి తప్పేది. ఇదేమీ తప్పుకాదు. ప్రపంచం నెమ్మదిగా అర్థం చేసుకుంటున్నది. సమాజం లేకపోయినా బతకొచ్చేమో కానీ బిడ్డ లేకుండా బతకలేను. నేను లేకపోతే నా బిడ్డ బతకలేడు. అందుకే బిడ్డే నా మొదటి ప్రాధాన్యం. మా ఆయన నన్ను సపోర్ట్ చేశారు. కాబట్టే నా బిడ్డ చదువు ఆగిపోలేదు. ఎంబీబీఎస్ చదివి, మాస్టర్ ఆఫ్ సర్జన్ చేశాడు. ఇప్పుడు అమెరికాలో వైద్య శాస్త్రంలో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

**సర్కారు భరోసా**

మారుతున్న సమాజానికి తగ్గట్టే ప్రభుత్వాల్లోనూ మార్పులు వస్తున్నాయి. చట్టాలు మారుతున్నాయి. స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించే ఐపీసీ సెక్షన్ 377ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీనిని రద్దు చేయడం లేదా సవరించడం మంచిదని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఎల్‌జీబీటీ చట్టం వచ్చాక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వాళ్లను కలిశాం. తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో.. ఆ శాఖ కమిషనర్ జనపనార బ్యాగుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ట్రాన్స్ కమ్యూనిటీకి చెందిన వాళ్లకు భోజనంతో పాటు నెలకు రూ. 15,600 ఇచ్చి జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ అందిస్తున్నారు. రెండో బ్యాచ్ శిక్షణ కొనసాగుతున్నది. 'తెలంగాణ స్టేట్ ట్రాన్స్‌జెండర్స్ వెల్ఫేర్ బోర్డ్'లో సభ్యురాలిగా ప్రభుత్వ దవాఖానాల్లో ట్రాన్స్‌జెండర్స్‌కు వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాను. నా బిడ్డకు ఇంట్లో మద్దతు లభించడం వల్లే అమెరికా వెళ్లి పీహెచ్‌డీ చేస్తున్నాడు. అందరికీ ఇలాంటి భరోసా లభించాలి. అప్పుడే ప్రయోజకులవుతారు. ధైర్యంగా సమాజంలో బతుకుతారు. ఇప్పుడు,ఆ వైపుగానే నా ప్రయాణం.

**మార్పు కోసం పోరాటం**

ఏ తల్లికైనా కన్నబిడ్డల మీద ప్రేమ ఉంటుంది. కానీ గే, లెస్బియన్, ట్రాన్స్ జెండర్స్ తల్లి సమాజానికి భయపడుతుంది. బిడ్డల్నీ భయపెడుతుంది. తల్లిదండ్రుల మద్దతు దొరికితే.. ఆ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుంది. జీవితంలో నిలదొక్కుకోగలరు. పిల్లలు తమ కోరిక ప్రకారం కాకుండా.. ఇంట్లో వాళ్ల ఇష్టప్రకారమే దుస్తులు వేసుకోవాల్సి వస్తున్నది. అలంకరణ చేసుకోవాల్సి వస్తున్నది. అవమానాలు, భయాల వల్ల ఇల్లు వదిలి పోతున్నారు. దీంతో చదువు ఆగిపోతుంది. ఉద్యోగం రాదు. జీవితంలో స్థిరపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల మనసెరిగిన దాన్ని కాబట్టే.. హెచ్ఐవీ బాధిత పిల్లలు, వృద్ధులు, అనాథలకు సాయపడినట్టే వీళ్లకూ అండగా నిలబడ్డాను. ఇల్లు విడిచిన వాళ్లకు కమ్యూనిటీ ద్వారా ఆశ్రయం కల్పిస్తున్నా. చదువుకోడానికి సాయం చేస్తున్నా. ఉద్యోగాలు ఇప్పిస్తున్నా. పదేండ్ల క్రితమే డిప్యూటీ మేనేజర్‌గా రిటైర్ అయ్యాను. దీంతో వీళ్ల కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాను. ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయం చేస్తున్నాను. చదువుకుంటానంటే అందుకూ తగిన ఏర్పాట్లు చేస్తాను.

## యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ాా% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.


విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లెయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి

ఎవరు తీసుకోవచ్చు?
ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.
బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి
ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.
ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.
పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.
సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**
అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.
బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.
పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.
అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా, విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హోటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.
పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.



వీటికి వర్తించవు
ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.
ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.
పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.
పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు
వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.
అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.
క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..
టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.
గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.
విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు




ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు.
కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.



**ఉదయం.. సాయంత్రం..**
అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**
విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.
విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**
సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కిలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.




**ఏ సంబంధం లేకుండా..**
అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**
అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**
అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..
భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్


**ఎన్నెన్నో అద్భుతాలు**
**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాకృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.
**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.
**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.
ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్ప్యాట్



విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిప్పెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిప్పెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.
తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.
ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.
ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.

# రాయల నగరిలో రంగుల కేళి

రాయల నగరిలో రంగుల కేళిఅద్భుత శిల్పాలు.. అపురూప ఆలయాలు.. రతనాలు అమ్మిన అంగళ్లు.. విజయనగర సామ్రాజ్య రాజధాని హంపి సౌందర్యమిది. రాయల వైభవాన్ని తుంగ భద్రంగా తనలో దాచుకుంది. అందుకే.. ఇప్పటికీ అక్కడి శిలలన్నీ శిల్పాలతో కళకళలాడుతున్నాయి. శిథిలావస్థకు చేరినా.. ఆలయ గోపురాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయి. ఏడాది పొడుగునా ఠీవిగా కనిపించే హంపి.. హోలీనాడు కొత్తగా పలకరిస్తుంది. కొంటెగా పులకరిస్తుంది. ఆనాడు అక్కడి రాళ్లు, రప్పలు, వీధులు అన్నీ రంగుల మయమవుతాయి! మనుషులంతా రంగుల్లో కలిసి పోతారు. ఆకాశమే హద్దుగా ఆటలాడుకుంటారు. ఆ సంబరంలో పాల్గొనాలని ఉందా..? అయితే చలో హంపి! రాయలవారి హంపి చుట్టేయాలంటే ఒక్కరోజులో సాధ్యం కాదు. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మిక సౌరభాలతో వెలుగొందుతున్న ఈ రాచనగరి అందాలు ఆస్వాదించాలంటే రెండు రోజులు అక్కడ ఉండాల్సిందే!హోలీ బృందావనంలో ఆనందాన్ని పంచుతుంది. ముంబయిలో ఆశ్చర్యపోయేలా అలరిస్తుంది. దక్షిణాదిలోనూ రంగుల పండగ ఉల్లాసంగా జరుగుతుంది. అయితే ఉత్తరాదితో పోల్చుకుంటే తక్కువే! హంపి విషయంలో ఈ సూత్రీకరణ వర్తించదు.






హోలీ కోసం హంపీకి ఎక్కడెక్కడి నుంచో ఔత్సాహికులు తరలివస్తారు. వీరిలో ఇరుగు పొరుగు రాష్ట్రాల వారుంటారు. ఉత్తరాది వారూ ఉంటారు. విదేశీయులైతే తప్పనిసరి. ఎవరొచ్చినా.. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతారు. రంగులు పూస్తారు. రాగాలు తీస్తారు. హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తారు.

## రంగులే రంగులు

హోలీకి ఒకట్రెండు రోజుల ముందే విదేశీ పర్యాటకులు గోకర్ణం, గోవాకు చేరుకుంటారు. పండగ సమయానికి బైకులేసుకొని రయ్‌మంటూ హంపికి వచ్చేస్తారు. పండగ పూట ఆనందం అంతా ఇంతా ఉండదు. నిమిషాల వ్యవధిలో హంపి కళ మారిపోతుంది. హంగామా మొదలవుతుంది. విరూపాక్షస్వామి రాజగోపురం వీధంతా వర్ణ రంజితం అవుతుంది. స్థానికులు, దేశీయ పర్యాటకులు సైతం ఆటపాటల్లో పాలుపంచుకుంటారు. ఎవరైనా ఎదుటపడితే చాలు.. రంగుపడుద్దంతే! ఎవరో తెలియకున్నా రంగులు చల్లడంలో తేడాలుండవ్! ఎవరు ఎవరో గుర్తుపట్టలేనంతగా రంగులు గుప్పేసుకుంటారు. ఫారిన్ నుంచి వచ్చిన అమ్మాయి.. పూలమ్ముకుంటున్న పెద్దమ్మపై రంగులు కుమ్మరిస్తుంది. అద్దంలోకి చూస్తూ బుర్రమీసాలు దువ్వుకుంటున్న అప్పన్న సంగతి బ్రిటన్ నుంచి వచ్చిన కుర్రాడు చూసుకుంటాడు. ఆటలు, పాటలు వీధి వీధంతా హోరు. వీరి చేష్టలతో హంపి పూర్వవైభవాన్ని సంతరించుకుంటుంది. అంటే రాయల కాలం దాటి యుగాలు వెనక్కి వెళ్లి ఒకప్పటి కిష్కిందపురంలా మారిపోతుందన్నమాట.

## హిప్పీ హ్యాపీ

విదేశీయుల రాకతో సందడిగా సాగిపోయే రంగుల ఆట మధ్యాహ్నానికి పూర్తవుతుంది. ఆ తర్వాత అందరూ కలిసి తుంగభద్ర నదికి వెళ్తారు. రంగులు పోయేదాకా ఈదులాడి.. బసకు చేరుకొని సేదతీరుతారు. ఎండ చల్లబడ్డాక నగర విహారానికి బయల్దేరుతారు. తుంగభద్ర ఆవలి ఒడ్డున హిప్పీ ఐలాండ్ ఉంటుంది. హంపి సంప్రదాయాలకు పట్టుగొమ్మ అయితే.. హిప్పీ ఐలాండ్ వినోదాలకు, విలాసాలకు అడ్డా. చుట్టూ పచ్చని పొలాలు.. మధ్యలో వెదురు కాటేజీలు.. దాబాలు.. హిప్పీ దుస్తులు, అలంకరణ సామగ్రి అమ్మే దుకాణాలు, విదేశీ వాయిద్యాలు అమ్మే కొట్లు, స్థానిక, విదేశీ రుచులు చూపించే ఆహార కేంద్రాలు.. ఇలా ఎన్నో ఉంటాయి. హంపికి వెళ్లే విదేశీయులు ఉదయం అంతా ఆలయాలు, గోపురాలు చుట్టినా.. సాయంత్రం అయ్యేసరికి హిప్పీ ఐలాండ్‌లో హ్యాపీగా కాలం గడిపేస్తారు. రంగుల పండగ ఇచ్చిన ఆనందాన్ని మూటగట్టుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

## బసకు భరోసా..

హంపిలో విడిదికి ఢోకాలేదు. హంపి ప్రధాన వీధుల్లోని దాదాపు అన్ని ఇళ్లు అతిథులకు ఆహ్వానం పలుకుతాయి. రూ.500 నుంచి రూ.1,000 లోపు అద్దె చెల్లిస్తే చాలు వసతి దొరుకుతుంది. విశేషమైన విడిది కావాలనుకుంటే రెస్టారెంట్లు, లాడ్జల తలుపు తట్టాలి. హిప్పీ ఐలాండ్‌లో కాటేజీలు బుక్ చేసుకోవచ్చు. అద్దె రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. భోజనం గురించి బెంగ అవసరం లేదు. స్థానిక రుచులతో పాటు దేశీ, విదేశీ వంటకాలు అందించే హోటళ్లు ఉన్నాయి.

## పహాడ్ రాగాలు

హంపీలోని విజయ విఠల ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయంలోని రాతి స్తంభాలు సరిగమలు పలుకుతాయి. ఇసుక, ఇతరలోహాలతో తీర్చిదిద్దిన 56 స్తంభాలను తాకితే చాలు.. సప్తస్వరాలు వీనులవిందు చేస్తాయి. వీటిని సరిగమ స్తంభాలు అని పిలుస్తారు. ఒకప్పుడు ఆలయాన్ని సందర్శించిన వారు స్తంభాలను మీటుతూ సరిగమలు వినేవారు. ఆలయ సంరక్షణలో భాగంగా ఈ స్తంభాలను పరీక్షించడం నిషేధించారు.

## చారిత్రక ఘనత

హంపిలో రాయల వైభవం అడుగడుగునా కనిపిస్తుంది. రాజుగారి విడిది, రాణిగారి స్నానశాల, గజశాల వంటి నిర్మాణాలు రాయల దర్పాన్ని తెలియజేస్తాయి. తులాభార మంటపం, భూగర్భ గృహం ఆనాటి కళాకారుల నైపుణ్యాన్ని కళ్లముందుంచుతాయి. పుష్కరిణి నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఏడు అంతస్తులుగా ఉన్న పుష్కరిణి భలేగా ఉంటుంది. ఒకప్పుడు ఈ పుష్కరిణిలోని నీటిని గొట్టాల్లాంటి రాతి నిర్మాణాల ద్వారా రాజప్రాసాదాలకు సరఫరా చేసేవారట. ఏనుగులను ఉంచే గజశాల నిర్మాణం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. గజశాలకు ఎదురుగా ఉన్న పచ్చటి ప్రాంగణంలో హాయిగా సేదతీరవచ్చు.

## ఎంత దూరం?

హైదరాబాద్ నుంచి సుమారు 378 కి.మీ (వయా రాయ్‌చూర్)
అనంతపురం నుంచి 163 కి.మీ
విజయవాడ నుంచి 560 కి.మీ (వయా అనంతపురం)

## ఎలా వెళ్లాలి?

హంపికి 13 కిలోమీటర్ల దూరంలోనే హొస్పేట్ రైల్వే జంక్షన్ ఉంది. హైదరాబాద్, విజయవాడ, అనంతపురం, కర్నూలు నుంచి హొస్పేట్‌కు రైళు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి హంపి వెళ్లడానికి బస్సులు, ప్రైవేట్ ట్యాక్సీలు దొరుకుతాయి.

## పౌరాణిక చరిత

హంపిలో కోతులు ఎక్కువ. రాయల కాలంలోనూ ఉండేవి. అంతకు ముందూ ఉన్నాయి. చాలా ఎక్కువగా ఉండేవి. లెక్కలేనన్ని ఉండేవి. రామాయణ కాలంలో అయితే వానర రాజ్యమే ఉండేదిక్కడ. అప్పటి కిష్కింద ఇప్పటి హంపి ఉన్న ప్రదేశంలోనే ఉండేదని స్థానికులు చెబుతారు. అందుకు తగ్గట్టే.. హంపి చుట్టుపక్కల సుగ్రీవ గుహ, అంజనాద్రి, హేమకూట పర్వతం, రుష్యమూక పర్వతం ఇవన్నీ కనిపిస్తాయి. వానరులు సీతాన్వేషణకు వెళ్లడానికి ముందు వర్షరుతువులో రామలక్ష్మణులు విశ్రమించిందిగా చెప్పే ఆలయం తుంగభద్ర చెంతన కనిపిస్తుంటుంది. ఐతిహాసిక ప్రాముఖ్యాన్ని తెలియజేసే ఈ ప్రదేశాలను సందర్శించడం మనసుకు ఆనందాన్నిస్తుంది. మాతంగి పర్వతం, అంజనాద్రి వ్యూ పాయింట్ల నుంచి సూర్యోదయం చాలా అందంగా కనిపిస్తుంది. ఈ కొండలపై ట్రెక్కింగ్ విన్యాసాలు జరుగుతుంటాయి.

## ఆధ్యాత్మిక విశిష్టత

రాయలకాలానికి ముందు నుంచే హంపిలో ఆధ్యాత్మిక గాలులు వీచాయి. అందుకు ఉదాహరణ విరూపాక్షస్వామి దేవాలయమే. దీనిని క్రీస్తుశకం ఏడో శతాబ్దంలోనే నిర్మించారు. హంపిలో జరిగే ఉత్సవాలన్నిటికీ విరూపాక్ష స్వామి ఆలయ వీధి ప్రధాన కేంద్రం. అచ్యుతదేవరాయలు నిర్మించిన తిరువెంగళ నాథాలయం ప్రముఖమైనది.

# వెన్నెల్లో.. రామచంద్రుడు దొంగలు కట్టిన గుడి

ఏకశిలానగరం..కానీ ఓరుగల్లు కాదు! తెలుగునాట సీతారామలక్ష్మణులు కొలువుదీరిన పుణ్యధామం.. కానీ భద్రాద్రి కాదు! వాల్మీకి రామాయణంలో కనిపించనిది.. వెన్నెల వెలుగుల్లో మురిపించేది.. ఒకే క్షేత్రం. అదే ఒంటిమిట్ట! ఆంధ్రప్రదేశ్‌లో అపర భద్రాచలంగా పేరొందిన ఈ దివ్యక్షేత్రం శ్రీరామనవమికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

ఒంటిమిట్టకు ఆ పేరు ఇద్దరు దొంగల వల్ల వచ్చింది. వంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు దారిదోపిడీలు చేస్తూ.. దోచుకున్న ధనాన్ని ఒంటిమిట్ట గుహల్లో దాచుకునేవారు. కోదండరాముడు ఆ దొంగల బుద్ధి మార్చి వారిని సన్మార్గంలో నడిచేలా అనుగ్రహించాడట. ఆ ఇద్దరూ స్వామివారికి గుడి కట్టించారని చెబుతారు. అలా ఈ క్షేత్రానికి ఒంటిమిట్ట అని పేరు వచ్చింది.



ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉంది ఒంటిమిట్ట. చుట్టూ కొండలు, పచ్చని పంటపొలాల మధ్యలో ఉంటుంది ఇక్కడి కోదండ రామాలయం. అపురూప శిల్పసంపదతో అలరారుతున్న ఈ దేవాలయ నిర్మాణంలో చోళరాజులు, విజయనగర రాజులు, మట్టిరాజుల కళావైభవం కనిపిస్తుంది. రాజగోపురాలపై అందమైన శిల్పాలు కనువిందు చేస్తాయి. ఆలయ మంటపంలోని ప్రతి స్తంభం ఒక కళారూపాన్ని ప్రదర్శిస్తుంది.



యుగయుగాల క్షేత్రం

ఒంటిమిట్ట ఆలయం వెనుక పౌరాణిక గాథలు ఎన్నో ఉన్నాయి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాలక్ష్మణులతో కలిసి ఇక్కడికి వచ్చి రాక్షసులను సంహరించాడట. దానికి కృతజ్ఞతగా మునులు ఏకశిలపై సీతారామ లక్ష్మణుల రూపాలను చెక్కారట. అందుకే ఇది ఏకశిలానగరమైంది. ద్వాపరయుగంలో జాంబవంతుడు ఈ మూర్తిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేశాడట.

చతుర్దశి నాడు..

ఒంటిమిట్ట ఆలయంలో ప్రత్యేకతలు ఎన్నో. సాధారణంగా శ్రీరామనవమి నాడు సీతారాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. ఇక్కడ మాత్రం చైత్ర శుద్ధ చతుర్దశి నాడు కల్యాణం చేస్తారు. రామాయణం ప్రకారం సీతారాముల వివాహం చైత్ర మాసంలో ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో జరిగింది. ఒంటిమిట్టలోనూ అదే రోజున కల్యాణం చేయాలని విజయనగర సామ్రాజ్య నిర్మాతల్లో ఒకరైన బుక్కరాయలు నిర్ణయించారట. తొలికల్యాణ మహోత్సవానికి ఉత్తరఫల్గుణి నక్షత్రం ఘడియలు రాత్రి పూట ఉండటంతో రాత్రివేళలోనే కల్యాణం జరిపించారు. నాటి నుంచి నేటి వరకు చతుర్దశి వెన్నెల్లో స్వామివారి పెళ్లి నిర్వహిస్తున్నారు. ఒంటిమిట్ట గర్భాలయంలో ఆంజనేయుడి విగ్రహం కనిపించదు. పవన సుతుడు.. సంజీవరాయుడిగా ఆలయం ఎదురుగా ఉంటాడు. బమ్మెర పోతన భాగవత కావ్యాన్ని ఇక్కడే రాశారని చెబుతారు. ఒంటిమిట్టకు ఏడాది పొడుగునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. శ్రీరామనవమి సందర్భంగా, చతుర్దశి రోజు జరిగే కల్యాణాన్ని తిలకించడానికి ఈ క్షేత్రానికి అసంఖ్యాకంగా భక్తులు తరలివస్తారు. స్వామివారి సేవలో తరించి.. కోదండరాముడి కొండంత దీవెనలు అందుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

ఇలా చేరుకోవచ్చు

ఒంటిమిట్ట కడప నుంచి 32 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కడప నుంచి బస్సులు, ట్యాక్సీల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. తిరుపతి నుంచి వచ్చే వారు రైలులో నందలూరుకు చేరుకుని అక్కడి నుంచి బస్సులో వెళ్లొచ్చు.

# సాహసగాళ్లకు సరైన అడ్డా!



వారంతం వచ్చిందంటే చాలు.. సాహస యాత్రికులు రామదండులా అక్కడికి వెళ్లిపోతారు. వీరతాళ్లను గుట్టలపైకి విసురుతారు. పైన పట్టుచిక్కగానే.. కింద నడుం బిగిస్తారు.. ఏకబిగిన పైకి ఎగబాకుతారు. కొత్తవాళ్లు పట్టుకు అవకాశమున్న చిన్నకొండలను అధిరోహించి హీరోలు అయిపోతారు. అలవాటు ఉన్నవాళ్లు ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా 150 మీటర్ల ఎత్తున్న భారీగుట్టను బిరబిరా ఎక్కేస్తారు. రాక్‌క్లైంబింగ్ సెంటర్‌గా పర్యాటక ప్రపంచానికి పరిచయమైన పాండవులగుట్టలో ప్రతీ వారం ఇదీ దృశ్యం. ఈ గుట్టలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం సమీపంలో ఉన్నాయి.

ఒకప్పుడు పాండవులు నడయాడిన ప్రాంతంగా చెప్పే ఈ గుట్టల్లో వింతలు అన్నీఇన్నీ కావు. కొండపై పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించిన ద్వారం అందరినీ ఆకర్షిస్తుంది. అక్కడికి సమీపంలో నాగుపాము పడగ ఆకారంలో పెద్ద గుహ తారసపడుతుంది. ఈ గుహకు ఎదురుగా మేకల బండ, కిందివైపు కుంతీ గుహలు ఉంటాయి. వీటి పక్కనే మంచినీటి గుహ ఉంటుంది. గుహలోని మంచినీటి చెలిమెలో రుచికరమైన చల్లని నీళ్లుంటాయి. మండువేసవిలోనూ చెలిమె ఎండిపోవడం ఉండదు. గుట్టలపై పాండవులు రథాలపై తిరిగిన గుర్తులు, భీముడి పాదాల గుర్తులు, భారీ రాళ్లతో నిర్మించిన కోట కనబడతాయి. ఇవన్నీ పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. వర్షాలు కురిసే వేళ.. పాండవుల గుట్టపై నుంచే జాలువారే నీళ్లు.. అందమైన జలపాతాలను మరిపిస్తాయి.

రాక్‌క్లైంబింగ్‌కు ప్యాకేజీ

ప్రతి శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లా ఎకోటూరిజం విభాగం ఆధ్వర్యంలో రాక్‌క్లైంబింగ్ జరుగుతుంటుంది. ప్యాకేజీ ధర రూ.500. రాక్‌క్లైంబింగ్, హైకింగ్, ర్యాపెలింగ్ క్రీడలు ఉంటాయి. మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి హెల్మెట్, గ్లౌజెస్ వంటివి ఇస్తారు. మరిన్ని వివరాల కోసం సందర్శించవచ్చు.

ఇలా చేరుకోవచ్చు

వరంగల్- భూపాలపల్లికి మధ్యలో రేగొండ మండలంలోని తిరుమలగిరి సమీపంలో ఈ గుట్టలున్నాయి. వరంగల్ నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో, భూపాలపల్లికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. వరంగల్ నుంచి భూపాలపల్లి, కాళేశ్వరం వెళ్లే బస్సులు రేగొండ మీదుగానే వెళ్తాయి. రేగొండ నుంచి 5 కిలోమీటర్లు వెళ్తే పాండవులగుట్టలు చేరుకోవచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.

వరద పాశం..

పాండవుల గుట్టల్లో శిలాయుగం నాటి ఆనవాళ్లున్నాయి. చెట్ల ఆకుపసరుతో వేసిన వర్ణచిత్రాలు మరో ఆకర్షణ. నాగుపాము పడగ గుహలో.. పాండవులు హోమం చేస్తున్నట్టున్న చిత్రం దర్శనమిస్తుంది. ఈ గుహకో ప్రత్యేకత ఉంది. వర్షాలు సకాలంలో కురువకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు, బియ్యం, బెల్లంతో అన్నం వండి ప్రత్యేక పూజలు చేస్తారు. దీనిని వరదపాశం అంటారు. దీనిని తయారు చేసే క్రమంలో అన్నం ఎటువైపు పొంగితే.. ఆ దిక్కులో ఉన్న గ్రామాల్లో వర్షాలు పడతాయని ఓ నమ్మకం. ఇన్ని ప్రత్యేకతలున్న పాండవులగుట్ట అభివృద్ధికి అటవీశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలుపరుస్తోంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు.

కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..
గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్ల కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.


# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# మలంగి.. మనసాగదండి! వారాంతంలో..





తెలంగాణకు దక్షిణాన ఉన్న నల్లమల అడవులు ఎంతటి అందమైనవో.. ఉత్తరాన విస్తరించిన కెరమెరి కొండలూ అంతే సుందరమైనవి. ఆదిలాబాద్–కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించిన గిరులు నిండా తరులతో అలరిస్తాయి. ఈ గుట్టల్లో ఓ భాగం మలంగి గిరులు. ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండల పరిధిలో విస్తరించి ఉన్న మలంగి కొండలు.. పచ్చదనంతో, నీటి చెలమలతో వేసవిలోనూ వ'సంతసాన్ని' కలిగిస్తాయి.

మలంగి లోయ గిరిజనుల ఆధ్యాత్మిక కేంద్రం. దశాబ్దాల కిందట ఫూలాజీ బాబా ఏళ్లకేళ్లు తపస్సు చేసిన ప్రాంతమిది. బాబా సిద్ధి పొందిన ప్రదేశానికి నేటికీ భక్తులు వస్తుంటారు. పట్నాపూర్ నుంచి మలంగి వరకు లోయమార్గంలో సాగే నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఓ అద్భుతం. రెండు గుట్టలు ఎక్కి దిగడంతో కలిగే అలసట.. అక్కడక్కడా తారసపడే జలపాతాలను చూడటంతో మాయం అవుతుంది. అందమైన నాలుగు జలపాతాలు 10 నుంచి 15 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ చేసే నాట్యం నయన మనోహరంగా ఉంటుంది. ఈ కొండల నడుమ నేలంతా ఈనిందా అన్నట్టుగా పచ్చని పంటలు కనిపిస్తాయి.కాశీకుండం..లోయలో నడవలేని వాళ్లు రోడ్డు మార్గంలో మలంగి క్షేత్రానికి చేరుకోవచ్చు. దారంతా ఎగుడు దిగుడులతో ఉన్నా.. కొండల మధ్య పాములా వంకర్లు తిరుగుతూ గమ్యానికి దారితీస్తుంది. ఈ మార్గంలోనే పలకరిస్తుంది మలంగి వాగు. మండు వేసవిలోనూ నిండుగా ప్రవహిస్తూ ఆశ్చర్యం కలిగిస్తుంది. వాగుపై ఉన్న మడుగు జలక్రీడలకు వేదికగా నిలుస్తుంది.

అక్కడక్కడా ఉండే ద్వీపాలపై ఫూలాజీ బాబాకు సంబంధించిన పవిత్ర స్థలాలు దర్శనమిస్తాయి. ఇక్కడికి సమీపంలోనే బాబా ప్రార్థనా మందిరం ఉంటుంది. ఇంకాస్త ముందుకు వెళ్తే పట్నాపూర్ నుంచి వచ్చే కాలినడక మార్గం కలిసే చోటు వస్తుంది. ఇక్కడ వాగు మలుపును గంగా సంగమ స్థలంగా భావిస్తారు గిరిజనులు. సమీపంలో ఉండే కుండాన్ని కాశీకుండంగా భావించి పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తర్పణాలు విడుస్తుంటారు. భక్తితో బాబాను ఆరాధిస్తూనే.. ప్రకృతిలోని ప్రశాంతతను ఆస్వాదిస్తారు. మధురమైన జ్ఞాపకాలతో తిరుగు ప్రయాణం అవుతారు.

పట్నాపూర్ మలంగి క్షేత్రం దర్శించడానికి హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే మార్గంలో ప్రయాణించి గుడిహత్నూరుకు చేరుకోవాలి. అక్కడి నుంచి ఉట్నూరు (38 కి.మీ) వెళ్లి.. హస్నాపూర్ మీదుగా పట్నాపూర్ (25 కి.మీ.) చేరుకోవచ్చు. బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి. బాబా ఆశ్రమం నుంచి మలంగి క్షేత్ర పరిసరాలన్నీ చుట్టి రావొచ్చు. బాబా జయంతికి..ఫూలాజీ బాబా తపస్సు ఆచరించిన ప్రాంతం కావడంతో.. మలంగి లోయను పవిత్రంగా భావిస్తారు గిరిజనులు. మలంగి వాగు ఆవలి ఒడ్డున బాబా తపస్సిద్ధి పొందిన ప్రదేశం ఉంటుంది. ఏటా బాబా జయంతి (ఆగస్టు 30), గురు పౌర్ణమి, మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలి వస్తారు.

## కొత్తగా: కునుకులో
# కదలిక లేదిక



దూర ప్రయాణాల్లో కునుకమ్మ ఇట్టే దరి చేరుతుంది. అలా నిద్రలోకి జారుకోగానే.. తల పక్కకు ఒరుగుతుంది.. చప్పున మెలకువ వచ్చేస్తుంది. పోనీ కాసేపు భుజం వాలుద్దామనుకుంటే.. పక్కసీట్లో అపరిచితుడు కన్నెర్ర చేస్తుంటాడు. ఆ సీట్లో స్నేహితుడున్నా.. ఇంట్లోవాళ్లున్నా.. కస్సుబుస్సులు తప్పవు. ప్రయాణం పూర్తయ్యే సరికి చాలీచాలని నిద్రతో తలపట్టేసినట్టు అవుతుంది. ఈ సమస్యకు పరిష్కారం హెడ్‌రెస్ట్ కవర్. కారులో, బస్సులో, విమానంలో దీన్ని వాడుకోవచ్చు. సీటుకు దీనిని అమర్చి అందులో తల దూర్చితే సరి. తల ఏ పక్కకు ఒరిగినా.. పట్టు జారకుండా చేస్తుంది. దీంతో ఏ కదలిక లేకుండా కునుకు తీసేయొచ్చు. కళ్లపై వెలుతురు పడకుండా కవర్ చేసుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్‌లో ఇవి దొరుకుతున్నాయి. ధర రూ.500 నుంచి మొదలవుతోంది.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర

వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు

ఆశాజనకంగా దిగుబడులు

పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**


యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



## శనగ కోత మరియు నిల్వలో పాటించాల్సిన మెళకువలు..!



యాసంగిలో శనగ, వేరుశనగ మరియు వరిని పండిస్తారు. ఈ పంటల ద్వారా వచ్చిన విత్తనాన్ని వచ్చే యాసంగి వరకు తగు జాగ్రత్తలతో నిల్వ చేసుకోవాలి లేనిఎడల కోత తర్వాత నిల్వ సమయంలో విత్తన నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంటుంది. విత్తనం కోసినప్పటి నుండి మరల అది భూమిలో విత్తే సమయం వరకు విత్తన నిల్వ సమయంగానే పరిగణించాలి. రైతులు పంట పక్వ దశను గుర్తించి సకాలంలో పంట కోత కోసి కోత అనంతరం మరియు తదుపరి నిల్వ సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అధిక నాణ్యమైన పంట దిగుబడి తద్వారా అధిక నికరాదాయాన్ని పొందవచ్చు.

**పంట కోత సమయం :**

పంటను సరైన సమయంలో కోయడం చాలా ముఖ్యం సాధారణంగా శనగ పంట పూత దశ నుండి 50-55 రోజులలో పరిపక్వతకు చేరుతుంది.

**పంట కోత లక్షణాలు :**

కాయలు ఆకుపచ్చ రంగు నుండి గోధుమ రంగుకు మారినప్పుడు, ఆకులు పసుపు బారి, పూర్తిగా రాలిపోయి మొక్క అంత ఎండినప్పుడు పంట కోతకు చేపట్టవచ్చు ఈ సమయంలో సకాలంలో కోత కోస్తే గింజ అధిక నాణ్యతను కలిగి మార్కెట్లో మంచి ధర పలుకుతుంది. పంటను కూలీలు లేదా కంబ్కెన్డ్ హార్వెస్టర్‌తో కూడా కోయించవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువ సామర్థ్యం కొరకు యంత్రాలని వాడాలి. వాడే ముందు యంత్రాలని శుభ్రపరచుకుంటే కల్తీలను నిరోధించవచ్చు. కోత సమయంలో అధిక వర్షపాతం, తేమ ఉన్నట్లయితే కీటకాలు మరియు శిలీంద్రాలు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**నిల్వలో పాటించాల్సిన జాగ్రత్తలు :**

జన్యురీత్యా అధిక నాణ్యత గల ఆరోగ్యకర విత్తనం ఎక్కువ కాలం పాటు నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది, కానీ విత్తన నిల్వలో తగు జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఆ విత్తనం నాణ్యతను కోల్పోయే అవకాశం ఉంటుంది, విత్తన నిల్వను ప్రభావితం చేసే అంశాలలో విత్తన తేమశాతం ముఖ్యమైనది. పంట రకాన్ని బట్టి విత్తనం తేమశాతం మారుతుంది. శనగలను 9% విత్తన తేమ వచ్చే వరకు ఎండలో మంచిగా ఆరబెట్టుకోవాలి. విత్తనాన్ని కోసిన వెంటనే కళ్లెంలో ఎండలో బాగా ఆరబెట్టాలి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట సమయం వరకు ఆరబెట్టి దగ్గరకు చేర్చి టార్పాలిన్ పట్టాలతో కప్పి నిర్దిష్ట తేమశాతం వచ్చేవరకు రోజు కూడా ఇలానే చేయాలి. ఎక్కువ ఎండ సమయంలో ఆరబెట్టడం అంత మంచిది కాదు. నిర్దిష్ట తేమశాతం వరకు విత్తనాన్ని ఆరబెట్టడం వలన నిల్వ సమయంలో చీడపీడల బారిన పడకుండా విత్తన నాణ్యత క్షీణించకుండా ఉండి పంట నిల్వ సమస్యలు కొంత తక్కువగానే ఉంటాయి. విత్తనాన్ని పండిరచే ప్రదేశం యొక్క వాతావరణం కూడా విత్తన నిల్వను ప్రభావితం చేస్తాయి. పంట కోత సమయంలో విత్తన తేమశాతం మరియు విత్తన నిల్వకు ఉండవలసిన నిర్దిష్ట తేమశాతం, విత్తనం నిర్దిష్ట తేమశాతంకు వచ్చిన తర్వాత దాన్ని చెత్త చెదారం లేకుండా ప్రాసెసింగ్ ద్వారా శుద్ధి చేసుకోవాలి.

## మామిడిలో సూక్ష్మపోషకాలు సవరణ



**సూక్ష్మపోషకాలు లోపాలు రావడానికి గల కారణాలు :**

1. సరిగా చివకని సేంద్రియ ఎరువుల వాడకం, తగినంతగా సేంద్రియ ఎరువుల వాడకం
2. మోతాదుకి మించి నత్రజని, భాస్వరం వంటి ఎరువులను విరివిరిగా వాడడం వలన
3. బహుళ పోషక ఎరువులు (కాంప్లెక్సు) ఎరువులు అధికంగా వాడటం వలన
4. సున్నపు క్షారగుణం అధికంగా గల నేలలు
5. ఎక్కువ కాలం నీరు నిల్వ ఉండడం.

తెలంగాణలో మామిడి ఉత్పత్తి 10.23 లక్షల మెట్రిక్ టన్నులు. మామిడి ఉష్ణమండల పంట, సరాసరి 24-30సెల్సియస్ ఉష్ణోగ్రత మిక్కిలి అనుకూలము.

ఫలరాజు అయిన మామిడి సాగుకు మన రాష్ట్రంలోని వాతావరణము చాలా అనుకూలంగా ఉండి మంచి నాణ్యమైన దిగుబడిని ఇస్తుంది.

మన రాష్ట్రములో పండిరచే మామిడి పండ్లు మన దేశములోనే కాక ఇతర దేశాల వారు కూడా దిగుమతి చేసుకొని ఇష్టంగా తింటున్నారు.

1. జింక్
2. బోరాన్
3. ఇనుముధాతు
4. కాల్షియం

సువాసన వెదజల్లే మల్లెల సాగుకు వేళాయె.!

**1. జింక్**

**లక్షణాలు :**

. జింకు లోపం సాధారణంగా చౌడు నేలల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

. జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించి, పాలిపోయి చనిపోతాయి.

. పెరుగుదల దశలలో జింకు లోపమున్న ఆకులు చిన్నవిగా మారి, సన్నబడి, పైకి లేదా క్రిందికి ముడుచుకొని పోతాయి.

. జింక్ లోపమున్న మొక్కలలో కణుపుల మధ్యదూరం తగ్గిపోయి, ఆకులు గులాబి రేకుల వలె గుబురుగా తయారవుతాయి.

. మొక్కల పెరుగుదల క్షీణించి, కాయల పెరుగుదల, నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుంది.

**నివారణ :**

కాయలు కోసిన వెంటనే జూన్-జూలై మాసాల్లో 15 రోజుల వ్యవధిలో 2 సార్లు లీటరు నీటికి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌తో పాటు 10 గ్రా. యూరియాను మరియు 0.1 మి.లీ. స్టికర్/వెట్టర్ (ఇన్‌డోట్రాన్ లేదా (ట్కెటాన్) కలిపి పిచికారి చేయడం వలన జింకు లోపాన్ని నివారించవచ్చు.

గొర్రెల ఆంత్రాక్స్ లేదా దొమ్మ వ్యాధి లక్షణాలు మరియు వ్యాప్తి గురించి తెలుసుకుందామా.!

**2. బోరాన్ :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు కురచబడి, ఆకు కొనలు నొక్కుకుపోయినట్లుయి పెళుసుగా తయారవుతాయి.

. కాయ దశలో కాయలు పగుళ్లు చూపడం సర్వసాధారణంగా కనబడే లక్షణం

**నివారణ :**

. బోరాన్ లోప నివారణకు ప్రతి మొక్కకు 100 గ్రా. బోరాక్స్ భూమిలో వేయాలి లేదా 0.1- 0.2% బోరాక్స్ లేదా బోరికామ్లం కొత్త చిగురు వచ్చినపుడు 1 లేదా 2 సార్లు పిచికారి చేయాలి.

**3. ఇనుముధాతు లోపం :**

**లక్షణాలు :**

. చెట్ల ఆకులు పచ్చదనం కోల్పోయి తెల్లగా పాలిపోతాయి.

. ఆకుల సైజు తగ్గిపోయి, తీవ్రమైన లోపం ఉన్న ఎడల మొక్కల ఆకులు పై నుండి క్రిందికి ఎండిపోతాయి.

. ఇనుముధాతు లోపం సాధారణంగా సున్నపురాయి నేలలో కనబడుతుంది.

**నివారణ :**

. 2.5 గ్రా. అన్నబేధి - 1 గ్రా. నిమ్మ ఉప్పు లేదా ఒక బద్ద నిమ్మకాయ రసం లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.